
# మంగళ హారతులు

సంకలనం, స్వరకూర్పు

'కళాప్రపూర్ణ'

డా॥ అవసరాల (నిండుమూరి) అనసూయాదేవి



తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

# మంగళ హారతులు


సంకలనం, స్వరకూర్పు

' కళాప్రపూర్ణ '

డా॥ అవసరాల (వింజమూరి) అనసూయాదేవి



ప్రచురణ

కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

2009

# MANGALA HARATULU

Collection of Songs with Carnatic Notations

*By*

**Dr. AVASARALA (VINJAMURI) ANASUYADEVI**

© All Rights Reserved

T T D Religious Publications Series No 796

First Edition . 2009

Copies 1000

*Cover Page : Bapu*

*Published by*

K V Ramanachary I.A.S .
Executive Officer
Tirumala Tirupati Devasthanams
Tirupati

*D T P* Chief Editor's Office,TTDs, Tirupati.

*Printed at*

Tirumala Tirupati Devasthanams Press
Tirupati.

# ముందుమాట

గ్రామీణుల మౌఖిక వాక్సంపద జానపద సాహిత్యం. పండితులను, పామరులను ఆనందింపజేసేవి జానపద గేయాలు. ఎంతో పురాతన ప్రాభవాన్ని సంతరించుకొన్న ఈ గీతాలు చాలవరకు మన సంప్రదాయ వ్యవహారాలలో ఇపుడు కనుమరుగవుతున్నాయి. అటువంటి అపురూపమైన అమూల్య గీతాలను ఎంతో శ్రమపడి సేకరించి వాటికి సంగీతాన్ని సమకూర్చడం అరుదైన విషయం. తరతరాలుగా విశేషవ్యాప్తిలో ఉన్న స్త్రీల పాటలివి. వీటిని సంగీతాభిరుచి కలవారు పాడుకునేందుకు వీలుగా స్వరపరచినవారు శ్రీమతి అవసరాల (వింజమూరి) అనసూయాదేవిగారు.

మన పూర్వ సంస్కృతి తన ఉనికిని కోల్పోతున్న ఈ తరుణంలో ఇటువంటి పాటలతో మన ఆచార సంప్రదాయాలను ప్రజలకు పరిచయం కావించడం హర్షింపదగిన విషయం. ముఖ్యంగా హైందవ సామాజిక వ్యవస్థలో గృహిణిగా స్త్రీ నిర్వహించే పాత్ర అతి ప్రధానమైనది. భారత స్త్రీ తన గృహంలోని వారందరికి శుభం కలగాలని అనవరతం కోరుకోవడం పరిపాటి. కనుకనే మంగళ హారతులను శుభకార్యాలలో తరచుగా స్త్రీలు పాడతారు. పండుగపబ్బాలు, వ్రతాలు, పూజలు, నోములు ఇట్టి శుభకార్యాలు మంగళహారతులతోగాని పరిసమాప్తం కావు.

జానపద సాహిత్య పరిమళాన్ని హత్తుకొన్న ఈ గీతాలన్నీ అమూల్యమైనవి. ఎంతో భద్రపరచుకోదగినవి. ఇట్టి పదాలను శ్రమపడి సేకరించి స్వరపరచిన శ్రీమతి అనసూయాదేవిగారి కృషికి మా అభినందనలు. ఈ పాటలు సంగీత సాహిత్య ప్రియుల ఆదరాభిమానాలను చూరగొంటాయని మా విశ్వాసం.

**కార్యనిర్వహణాధికారి**
**తిరుమల తిరుపతి దేవస్థానములు.**

# అంకితం

తిరుమలేశుని పాదపద్మములకు
ఈ పుస్తకం
సభక్తికంగా సమర్పితం.

-అనసూయ

# పరిచయం

కళాప్రపూర్ణ డాక్టర్ అనసూయాదేవితో నా పరిచయం 50 ఏళ్ళ నాటిది. అంటే స్వర్ణోత్సవం అయిందన్న మాట.

అనసూయ 10 యేళ్ళలోపు పిల్లగా ఉన్నప్పుడే, హాస్యరస పితామహుడు, సంగీతజ్ఞుడూ అయిన కీ॥శే॥ వల్లూరి జగన్నాథరావుగారితో కలిసి, గ్రామఫోన్ రికార్డ్సు ఇవ్వడానికి మద్రాను వచ్చింది. తన తల్లిదండ్రులతో సహా. అప్పుడే కర్ణాటక సంగీతపు రికార్డ్సు ఇవ్వడానికి, నేను నా తండ్రిగారితో వచ్చాను. 1933-34లో అనుకుంటాను. అనసూయ చక్కగా కర్ణాటక సంగీతం పాడడమే కాక, ఎంతో నైపుణ్యంతో తెలుగు జానపద గేయాలు రికార్డ్సు ఇస్తుంటే విని, నేను చాలా మెచ్చుకున్నాను.

అలాంటి అనసూయ, 50 యేళ్ళ అనుభవంతో, కృషితో, లలిత, జానపద సంగీతాల్లో ప్రావీణ్యం సంపాదించి, దానికి తగిన గుర్తింపుగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిచేత 'కళాప్రపూర్ణ' గౌరవం పొందిందంటే ఆశ్చర్యమేముంది?

50 యేళ్ళ నుంచీ, శాస్త్రీయ సంగీతపు దృఢ పునాదులపైని తను కంపోజ్ చేసిన లలిత భావ సంగీతంతోపాటు, తనకు అభిమానమైన, జానపద సంగీతాన్ని కూడా, కచేరీలలోనూ, రేడియో, గ్రామఫోన్ రికార్డ్సు ద్వారాను, సినిమాల ద్వారాను, అనసూయ ప్రచారం చేస్తూనే ఉంది.

తాను సంపాదించిన ఈ కళావిజ్ఞానాన్ని గ్రంథరూపంగా ప్రజలకు అందచేస్తుందంటే, ఇది తెలుగు సాహిత్యానికీ, సంగీతానికి కూడా అమూల్యమైన సేవ అన్నమాట. ఇంతవరకూ, ఆంధ్రప్రభుత్వం, సంగీత అకాడమీ సహకారంతో 'కృష్ణశాస్త్రి కృతులు' (ఆమె కంపోజ్ చేసిన సంగీతంలో) 'జానపద గేయాలు' అన్న రెండు గేయ సంపుటాల్ని కర్ణాటక 'నొటేషన్'తో స్వరపరచి ప్రచురించింది.

ఇప్పుడు తనవద్ద కొల్లలుగా ఉన్న 'స్త్రీల పాటలు' స్వరపరచి అయిదు సంపుటాలుగా ప్రచురిస్తూ, నాతో గల చిరకాలమైత్రిని పురస్కరించుకుని, నన్ను కొన్ని పరిచయ వాక్యాలు వ్రాయమని కోరింది. నేను అంగీకరించాను. నా దృష్టిలో, భగవంతుడిలాగ, వివిధ రూపాల్లో విరాజిల్లుతూ ఉన్న సంగీతం అంతా ఒక్కటే, అది ఒక సముద్రం, శాస్త్రీయ సంగీతమైనా, జానపద సంగీతమైనా ఆ మహాసముద్రంలో కలిసే నదులే.

ఈ 'స్త్రీల పాటలు" అయిదు సంపుటాలూ ప్రజాబాహుళ్యం పాడుకునే జానపద సంగీతానికి, శాస్త్రీయ సంగీతానికి మధ్య వంతెన లాంటివి ఈ పాటలు. ముఖ్యంగా పట్టణాల్లో సంస్కారం గల స్త్రీలు పాడుకొనేవి కనుక, సాహిత్యం బాగుండడమే కాక, వీటి సంగీతం, చాలావరకు రాగ తాళ బద్ధం అయి, శాస్త్రీయ సంగీతానికి చేరువగా ఉంటుంది.

నేను ఈ గ్రంథాలకి పరిచయ వాక్యాలు వ్రాస్తూ ఈ కృషి ఇంకా సాగించాలని, అనసూయని ఆశీర్వదిస్తున్నాను.

- డి.కె.పట్టమ్మాళ్

# పరిచయ వాక్యాలు

అనసూయతో నాకు దాదాపు 45 యేళ్ళ పరిచయం. 1942లో, ఆమె ఆకాశవాణి, మద్రాసులో, మ్యూజిక్ కంపోజర్‌గా పని చేస్తున్నప్పుడు, మా సోదరుడు విజయకృష్ణ ద్వారా పరిచయమయింది. అనసూయ రత్న పాపకు తల్లి అయిన రోజుల్లో మా ఇంటి ప్రక్కన కాపురం ఉండేవారు. అప్పటి నుంచి మేము చాలా సన్నిహితులం అయ్యాం. మా కళాస్నేహం పెరిగింది. మాది పరస్పరాభిమానం.

కవులు, కళాకారుల కుటుంబంలో పుట్టిన అనసూయకి సంగీతం అభిమాన కళ కావడం సహజం. కర్ణాటక సంగీతంలో సంగీత సామ్రాట్ కీ॥శే॥ శ్రీ మునుగంటి వెంకటరావు పంతులుగారి శిష్యురాలు. శాస్త్రీయ సంగీత జ్ఞానంతో, లలిత, జానపద సంగీతాలను క్రొత్త పంథాలో నిర్మించి, తెలుగువారి నవ్య సంగీతానికి మార్గదర్శకురాలయింది. అనసూయ మ్యూజిక్ కంపోజర్‌గా సంగీతం కూర్చిన నవకవుల గేయాల్ని, పదాలూ, జావళీల సొకడలను స్ఫురింపచేస్తూ, భావపూరితంగా పాడేది. అలాగే ఎన్నో వన్నె వన్నెల జానపద గేయాలను 'జానపద గేయాలు ఇంత బాగుంటాయా' అని అనిపించే లాగ అనసూయ పాడుతూండగా విని ఆనందించాను. సంగీతంలో క్రొత్త పంథాని త్రొక్కిన విప్లవకారిణి అనసూయకు నా ఆశీస్సులు ఆనాడే అందించాను.

తరతరాల నుంచి ప్రజాదరణ పొందుతూ విశేష వ్యాప్తిలో ఉన్న స్త్రీలపాటల్ని, సంగీతాభిరుచి కలవారు పాడుకోడానికి వీలుగా స్వరపరచి అయిదు సంపుటాలుగా ప్రచురించడం, సంగీతకళకు, సంగీత లోకానికి అనసూయ చేసిన అమూల్య సేవ. అందుకు నేను ఆమెను శ్లాఘిస్తూ, మనసారా ఆశీర్వదిస్తున్నాను. ఈ పురాతన కళా సంస్కృతిని పొందుపరచ వలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. ఎన్నో పురాతన రాగాలు జానపద గేయాల్లో పుట్టి, శాస్త్రీయ సంగీతంలో ప్రవేశించాయి. అలాంటి అనాది రాగాల్ని జాన

పదులు పాడుతుంటే, ఆ నుడికారంలోనే స్వరపరచి, పొందుపరచి ప్రచారం చేసిన కీర్తి అనసూయకు దక్కింది. ఇంతేకాదు జానపద సంగీతాన్ని సభల్లోనూ, ఆల్ ఇండియా రేడియోలోనూ ప్రవేశపెట్టిన ఘనత కూడా అనసూయదే. ఈ సేవ నిరాటంకంగా సాగడానికి ఆమెకు భగవంతుడు ఆయురారోగ్యాల్ని ప్రసాదించు గాక.

- టి. ముక్త

# ప్రశంసా వాక్యాలు

పల్లెలే మన దేశానికి పట్టుకొమ్మలు. పల్లెపడుచుల మనోద్వేగాలే మన సంస్కృతికి ప్రతిబింబాలు. అణుయుగంలో పరుగెత్తే మనకి ఈ ప్రతి బింబాలు ఎలా దొరుకుతాయి? పాశ్చాత్య నాగరికతకై ఉవ్విళ్ళూరే ప్రజల మనోప్రవృత్తికి ఈ సహజభావ ప్రకటితాలను ఏ విధంగా దగ్గరగా తీసుకు వెళ్లాలి? ఈ ప్రశ్నల జవాబే శ్రీమతి అనసూయాదేవిగారి అయిదు దశాబ్దాల కృషి.

పండితులను, పామరులను - పట్నవాసీయులను, పల్లెవాసీయులను ఒకే విధంగా ఆకర్షింప చేసేట్లు జానపద సంగీతాన్ని సేకరించి, పరిశోధించి, సహజరీతిని పాడి పల్లెవాసీయులను సహితం మైమరపింప చేసిన ప్రతిభాశాలి శ్రీమతి అనసూయాదేవి. తెరమరుగున వింటే పల్లె వాసీయులే పాడుతున్నారా అనే సహజత్వాన్ని సృష్టింపగల్గినవారు ఆమెయే.

మంచికుటుంబంలో జన్మించి, చదువు, సంస్కారంకల్గి, మన సంస్కృతీ సంపదలో ఒక ముఖ్యభాగం అయిన జానపద సంగీతాన్ని ఒక సబ్జక్ట్‌గా తీసికొని దానిలో కళాపరిపూర్ణత చెందిన వ్యక్తి 'కళాప్రపూర్ణ' అనసూయాదేవిగారు.

తన అయిదు దశాబ్దాల కృషిని పాడి ప్రచారం చేయడమే కాకుండా తన అనుభవాన్ని భావితరాల వారికి పంచిపెట్టే సదుద్దేశంతో పెళ్ళిపాటలు, ఒక పుస్తకం, మేలుకొలుపులు, లాలిపాటలు, వృత్తిపాటలు, కోలాటంపాటలు, గొబ్బిపాటలు, మరొక పుస్తకం, పండుగ పాటలు, నోములు వ్రతాల పాటలు, సంవాదాలు సాంప్రదాయపు పాటలు, మంగళ హారతులు మొదలైన పాటలను మరొక పుస్తక రూపంలో పొందుపరచాలనే ఉద్దేశ్యం కడు ప్రశంస నీయం. సంగీతజ్ఞానం కల అనసూయగారు క్లిష్టమైన రాగాలలో ఉన్న జానపద గేయాలను కూడా సర్వసహితంగా పొందుపరచి ముద్రించడం వల్ల ఈ

పుస్తకాలు ప్రజాదరణ పొంది బహుళ ప్రచారం చెందుతాయనడంలో ఎట్టి సందేహం లేదు.

జానపద సంగీత ప్రచారానికి ఎనలేని మహోపకారం చేస్తున్న శ్రీమతి అనసూయ అక్కయ్యగార్కి నా ప్రత్యేక అభినందనలు.

ఇట్లు
**కుమారి శ్రీరంగం గోపాలరత్నం**
ఆస్థాన విద్వాన్, తిరుమల తిరుపతి దేవస్థానం
ప్రిన్సిపాల్, యస్.బి.ఆర్.గవర్నమెంట్ సంగీత,
నృత్య కళాశాల, సికింద్రాబాద్

# 'అ' కారం

అక్షర మాలలోని మొదటి అక్షరం రెండుసార్లు ఉపయోగించే అవసరాల అనసూయతో మా పరిచయం మూడు పదులు దాటి - నాలుగో పదిలోకి వచ్చేసింది. తమిళంలో అచ్చులని ప్రాణమున్న అక్షరాలు 'వుయిర్ ఎళుతుగళ్' అంటారు. మా పేర్లు చాలామటుకు ప్రాణంలేని హల్లుల్తో ప్రారంభమవుతాయి. రెండు 'ఎ'ల అనసూయ, అవసరాల అనసూయ కాక మునుపే భావగీతాలకి తన గాత్రంతో ప్రాణం పోసింది.

దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు భావకవిత్వానికి ఒక రసప్రపూర్ణమగు వరవడి చుడితే, వరవడికి సంగీతం కూర్చి గానమాధురి నిచ్చింది అనసూయ. తర్వాత చెల్లెలు సీతను కలుపుకుంది. ముప్పై అయిదేళ్ళ క్రితం అనసూయ సీతలకి నేటి జయప్రద జయసుధ కంటే ఎక్కువ మంది అభిమాను లుండేవారు. అయితే అది వాసిలో రాసిలో కాదు.

అసలు భావగీతాలు చదివినపుడు కంటే, పాడినపుడు మధురంగా ఉత్తేజకరంగా ఉంటాయి అన్నది. 'ఓహో వసంతా - ఓయి వసంతా' అని అనసూయ చిరు బొంగరు గళంతో పాడినపుడు, నిజంగా వసంతం, మన ముందు నిల్చున్నట్లే ఉండేది. బసవరాజువారి 'గుత్తి వంకాయ కూర' మేనమామ కృష్ణశాస్త్రిగారి 'జయ జయ ప్రియభారత', శ్రీశ్రీ 'ఆనందం అర్ణవమైతే' నండూరివారి 'ఎంకి పాటలు' కొనకళ్ళవారి 'మొక్కజొన్న తోటలో', వీటిని ఈనాటి సినిమా పాటలకంటే ఎక్కువగా, ఒక కాలంలో హమ్ చేసే వారండే అందుకు కారణం అనసూయ. భావగీతాలకి, తద్వారా సినిమా సంగీతానికి బాట వేసిన **'లలిత సంగీత వైతాళికురాలు'**.

అనసూయ చక్కగా పాడగలదు, సరదాగా కబుర్లు చెప్పగలదు. శరీరంతోబాటు మనసుని కూడా నిత్య యవ్వనంతో చైతన్యవంతంగా ఉంచుకోగలదు. వీటన్నిటితోపాటు మన సంస్కృతిలోని ముఖ్యాంగమైన

స్త్రీ పాటలని వెతికి తీసుకొచ్చి, వాటికి సశాస్త్రీయమైన బాణీ కట్టి, ముందు తరాలవారికి అందించాలని ఆశపడుతుంది. ఇది అందరూ ఆమోదించి, ప్రోత్సహించాల్సిన విషయం. స్త్రీలకి వానప్రస్థం లేదు కాబట్టి, అనసూయ బాధ్యతలన్నిటిని పూర్తిచేసి, గానప్రస్థం చేపట్టింది. ఒక రకంగా అనసూయ ప్రయత్నంలో తెలుగువారికి తమ సాంస్కృతిక సంపదని అందచేస్తున్నది.

ఏజాతి, ఏదేశం తన పూర్వ సంస్కృతిని, నాగరికతని మర్చి పోకూడదు. అలా తన పూర్వీకుల నాగరికతను విస్మరించి కొత్త సమాజం ప్రారంభిద్దామనుకున్నపుడు అది పునాదులు లేని భావనమవుతుంది. అనసూయ ఈతరం వారికి తమ సంస్కృతి ఏమిటో, వెనుకటి తరాలవారు ఎటువంటి ఆచార వ్యవహారాలు పాటించేవారో, ఈ స్త్రీల పాటల ద్వారా పరిచయం చేస్తున్నది. వెనుకటి తరంవారి జీవితాలకి దర్పణం పట్టి, వారి సరసోక్తులనీ, ఛలోక్తులనీ చరిత్ర పుటలలో బంధించి, రాబోవు తరాల వారికి అందిస్తున్నది. ఇది కొందరికి అర్థవిహీనమైన చాదస్తం పాటలుగా అనిపించ వచ్చు. కాని ఈనాడు పందొమ్మిదవ శతాబ్దపు 'మోడల్ విలేజస్' అంటూ దేశదేశాలు, తమ తమ ప్రాచీన జీవన విధానాన్ని, అప్పటి విధంగా నిర్మించి, చూపిస్తున్నపుడు, ఈ పాటలు మటుకు ఒకనాటి తెలుగు జీవన విధానానికి ప్రతీకలు కావు - అని ఎవరనగలరు?

ఇరవై ఒకటవ శతాబ్దిలో అడుగుపెడుతున్న యీ సమయంలో ఇరవయ్యో శతాబ్ది మొదటి భాగంలో 'తెలుగువారు ఎలా వున్నారు' 'పెళ్ళి పేరంటాలు వంటి వేడుకలు ఎలా ఉండేవి?' అన్న విషయాలు తెలుసుకోవ డానికి ఈ యువతరం, ఇప్పుడు కాకపోతే, ఇంకో పాతికేళ్ళకైనా, ఈ పాటలని తమ పరిశోధనకి రిఫర్ చేస్తారన్న నమ్మకం నాకు ఉంది.

మల్లెమొగ్గల రవిక, జాజి మొగ్గల రవికా ఎలా వుంటాయి? కమిటీ కోరి అంటే ఎలా ఉంటుంది? అన్న కుతూహలం నాకే కలిగినపుడు, ముందు తరాలవారికి ఎందుకు కలగదు? తప్పకుండా కలుగుతుంది. అటువంటి

కుతూహలం, జిజ్ఞాస పాఠకులలో కలిగించడమే ఉత్తమ గ్రంథలక్షణం. అనసూయ చాలా శ్రమపడి ఈ పాటలని ఎన్నో రోజులుగా సేకరించి, అపురూపంగా పదిలపరచి ఈనాడు గ్రంథరూపంలోకి అయిదారు సంపుటాలు తీసుకొచ్చారు. మంచిది ఒక పువ్వు వికసిస్తేనే మనకి ఎంతో కనుల పండుగగా వుంటుందే - నూరు పువ్వులు వికసించినపుడు ఎంత మనోహరంగా ఉంటుందో?

ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి 'కళాప్రపూర్ణ' అందుకుని, గృహలక్ష్మి స్వర్ణ కంకణంతో గౌరవింపబడిన, రెండు 'అ'ల అనసూయ ఒక మంచి పని చేస్తోంది. దానిని ప్రోత్సహించి, మేమూ వున్నాము అని సరసన నిల్చునే ప్రయత్నంలో...

-మాలతీ చందూర్

# 'సంగీత త్రివేణి'

**సంగీతమపి సాహిత్యమ్ !**
**సరస్వత్యాస్తన ద్వయమ్**
**ఏకమాపాత మధురమ్**
**అన్యదాలోచనామృతమ్ !**

ఆపాత మధురమైన సంగీతాలాపన ద్వారా శ్రోతల మనస్సులను ఉఱ్ఱూతలూగిస్తూ గానకళా రంగానికి ఎనలేని సేవ చేస్తున్నారు శ్రీమతి అనసూయాదేవిగారు. అర్ధ శతాబ్దికి పైగా.

నాటి భావకవుల మధుర గీతాలకు లలిత స్వర రచనలను కూర్చి, తమ సోదరి సీతాదేవిని కలుపుకొని పాడి, పండిత ప్రశంసల నందుకున్నారు. లలిత సంగీతానికి శాస్త్రీయ సంగీతం ప్రక్క స్థానం చేకూర్చినట్టి ఖ్యాతి అనసూయాదేవి గారిదే ననవచ్చు. అజ్ఞాత కవుల కలాలనుండి జాలువారి జానపదుల గళాలలో వినవచ్చే మట్టిలోని మాణిక్యాలవంటి గేయాల నెన్నిటినో సేకరించి వాటికంటియున్న దుమ్మూ ధూళులను దులిపి, చక్కటి మెరుగులను కూర్చి, సభారంజకంగా ఆలపించి, ప్రజలను మైమరపింప చేశారు. జానపదగేయం అనగానే మనకు స్ఫురించేది వింజమూరి సోదరీ మణులు. శాస్త్రీయ లలిత, జానపద, సంగీతాల త్రివేణీ సంగమ రూపులైన అనసూయాగారిని ప్రజలూ - ప్రభుత్వమూ, ఉరు బిరుదావళులతోనూ ఘన సన్మానాలతోనూ సత్కరించింది. సత్కరిస్తోంది.

పరుసవేదిలాంటి వీరి స్వరరచన ఇత్తడినైనా పుత్తడి చేయక మానదు. కవివాణి ఎలాగున్నా అనసూయగారు కనుక బాణీని కూరిస్తే వినేవారి గుండెల్లో పదికాలాలపాటు గుబాళిస్తూనే వుంటుందా పాట.

ఇప్పటికైనా జాతీయ అంతర్జాతీయ మన్ననలందినట్టు వీరి గీతాలు గాలిలో కలిసిపోకుండా, అక్షరబద్ధం కావడం ఎంతైనా సంతోషింపదగినది.

గాయకులకు, మార్గదర్శకంగాను, సంగీతానురక్తులకు కొంగుబంగారంగానూ స్వరరచనాబద్ధమైన ఈ గీతాలు అయిదు సంపుటాలుగా ప్రచురితమై వెలువడ్డాయి. (1) పెళ్ళిపాటలు, (2) స్త్రీల పాటలు, (3) పండుగలు, పూజలు పాటలు, (4) సంవాదాలు, సాంప్రదాయపుపాటలు, (5)మంగళహారతులు.

పురాతనమైనవీ, సాంప్రదాయబద్ధమైనవీ, తెలుగువారి దైనందిన జీవితంలో తటస్థపడే అనేక సంఘటనలు - సన్నివేశాలతో ముడివడి వున్నట్టివీ గీతాలు. అజ్ఞాత వాగ్గేయకారులు తెలుగు తల్లికి అర్పించిన ఈ గీతికా సుమాలకు తగిన స్వరరచన చేసి, నేల నాలుగు చెరగులా నినదించేటట్లు రూపొందించారు అనసూయాదేవిగారు.

ఈ పాటలను పరిశీలిస్తే, ప్రజల జీవన విధానంలో ఎంతో ఘన సంబంధం కలిగినవిగా స్పష్ట పడుతుంది. గ్రామీణ వాతావరణం పూర్తిగా అదృశ్యంగా కాని ఊళ్ళలో ఇప్పటికీ, పండుగా - పబ్బాలలోను, విందులు - వినోదాలలోను, పెళ్ళి - పేరంటాలలోను, ఈ పాటలు వినబడుతుంటాయి. ముఖ్యంగా స్త్రీలు తమ రోజువారీ కార్యక్రమంలో ఒక భాగంగా వీటిని పాడుకుంటూనే ఉంటారు. భగవన్నామాలతో విరాజిల్లుతూ భక్తి ప్రపూరితంగా ఆలపించబడే మేలుకొలుపు పాటలు, లాలి పాటలు, మంగళహారతులు మొదలైనవెన్నో! ఇవి భగవరాదారాధన కైంకర్య రూపమైనవి.

తరతరాలుగా పెళ్ళిపేరంటాలలో పాడే పాటల్లో వియ్యాలవారి వేళాకోళాలు, మంగళహారతి పాటలు మానసికోల్లాసాన్ని కలిగించేవి. ఇలాగ అనేకం నిసర్గ మనోహరమైన నేటి నాగరిక ప్రపంచంలో క్రమక్రమంగా తెర మరుగైపోతూ, కాలగర్భంలో కలిసిపోతున్న వాటిని సేకరించి, శాస్త్రీయ రాగ తాళాలతో స్వరబద్ధమొనర్చి వాటికి శాశ్వతత్వాన్నాపాదించిన అనసూయా దేవిగారి కృషి అనన్య సామాన్యమూ, అభినందనీయం. వారికిదే నా నమో వాక్కులు.

**- డాక్టర్ నిర్మలాదేవి**

హైదరాబాదు.

# ఒక్కమాట

జానపద సాహితీ సేవలో తల పండిన మేధావి వింజమూరి అనసూయ. ఇది జగమెరిగిన సత్యం. అనసూయ గొంతులో జానపదం జాణపదంగా శోభిల్లిందనడము సత్యమే. సంగీతం మనసోల్లాసం కల్గించి మనస్సుకి విశ్రాంతి నిస్తుంది. జానపదగీతి మనసునే ఊగిసలాడించి మైమరపిస్తూందన్న విషయం అనసూయ పాట విన్నప్పుడుగాని అర్థం కాదు. జీవితం సర్వం యీ సాహితీ సేవలో గడిపిన అనసూయ నాకు పరమ ఆప్తురాలు మిత్రురాలు. 'పాట వినిపించి మైమరపించటం కాదు. వీటిని భద్రపరచే ప్రయత్నం కూడా చెయ్యాలి మీరు' అని నేనామెకెన్నో సంవత్సరాల నుంచి చెప్తూ వస్తున్నాను. ఇప్పుడిప్పుడే ఆమె ఈ కృషి ప్రారంభించారు. దీనికి అందరి సహాయ సహకారాలు చాలా అవసరం. ఆమె ఈ కృషికి జానపద సాహితీ సంపదలు భద్రపరచాలని ఉబలాటపడుతున్న సంస్థలూ వ్యక్తులూ యితోధికంగా సహకరించి చేయూత నివ్వాలని నా కోరిక. అంతేకాదు, ఆమె గాత్రంలో వీటిని టేపులపై భద్రపరచి భావితరాలకి తరగని నిధిగా అందించే ప్రయత్నం కూడా త్వరగా చేపట్టాలి. అందుకు జానపద విభాగాలు కల సంస్థలు ముందుకొచ్చి పూనుకోవాలని నా ఆశ.

అనసూయ సేకరించి, సంగీత పరచిన యీ మంగళహారతులు ఆమె పట్టుదలకు నిదర్శనం. ఇలాగే అన్నీ గ్రంథస్తం కావాలి. రికార్డు కావాలని నా తీరని కోరిక. త్వరలోనే తీరుతుందని ఆశ.

**- కె. రామలక్ష్మి**

మద్రాసు.

# నా మాట - నా పాట

నేను అభ్యసించింది, ఆరాధించేది, నాదస్వరూపమైన శాస్త్రీయ సంగీతం అయితే, నేను ప్రేమించి ప్రచారం చేస్తున్నది, కళాస్వరూపం అయిన లలిత సంగీతం, జానపద సంగీతం అయ్యాయి. ఈ మూడు ప్రవాహాల సమైక్యతే, అనంతం, అగాధం, అపారం అయిన సంగీత త్రివేణి.

మాతాత తండ్రుల స్వగ్రామం పిఠాపురం. నేను పుట్టి పెరిగినది కాకినాడలో. నేను రెండుచోట్లా ఉంటుండేదాన్ని. ఈ నాగరిక గ్రామీణ వ్యవస్థల రాపిడి, లలిత జానపద సంగీతాలతో గాఢమైన సాన్నిహిత్యంగా నాలో రూపొందింది.

జమీందారీ స్థలమైనా, పెద్ద గ్రామంలాగుండే పిఠాపురంలోను, పెద్ద రేవు పట్టణం అయినా, గ్రామ వాతావరణం కూడా మిళితమైయున్న కాకినాడలోనూ కూడా, నిత్యమూ నా వీనులకు విందుచేసి, నా హృదయ తంత్రుల్ని స్పందింపచేసేవి జానపద గేయాలు. లెక్కలేనన్ని జానపద గేయాల్ని ఆ రోజుల్లోనే సేకరించాను. ఆ జానపద గేయాలకి కర్ణాటక లలిత సంగీతాలతో పాటు ఓ స్థానం సంపాదించగలుగుతాననీ, రేడియోలో సభల్లో పాడగలుగు తాననీ, పుస్తకాలు వ్రాస్తాననీ అప్పుడు అనుకోలేదు. 'హాబీ' (Hobby) గానే కొన్ని వేల జానపద గేయాల్ని సేకరించాను. ఆ జానపద గేయాల్లో నన్ను ఎక్కువగా ఆకర్షించినవి, శాస్త్రీయ సంగీతానికి సన్నిహితంగా ఉన్న స్త్రీల పాటలు. ఎన్నో రకరకాల స్త్రీల పాటలు పాడగలిగిన, గతించిన మా ముసలమ్మ లెందరో నాకు సంగీత జ్ఞానం కలిగినదాకా బ్రతికి ఉండడం, నిజంగా నా అదృష్టం అనుకుంటాను. మా కాకినాడ, అరిళ్ళ అగ్రహారంలో, విజయలక్ష్మి అత్తయ్య నేర్పిన పాటలు. నా పెత్తల్లి బుల్లెమ్మా యక్కయ్య, పినతల్లి కామేశ్వరి అక్కయ్య ఇచ్చిన పాటలు, మా అన్న నేర్పిన కొల్లలు మంగళ హారతులు, మా సూరమ్మ వదినె, ఆమె అక్కలూ, ఇంకా ఎందరో వయోవృద్ధులు, ఇచ్చిన పాటలు నేర్చుకుని, వాటికి మెరుగులు పెట్టి నా

పద్ధతి (Style)లో పెళ్ళిళ్ళలోనూ, అప్పుడప్పుడు సభల్లోనూ పాడడం ఆనాటి రివాజు. ఆ పాటల్ని జ్ఞప్తికి తెచ్చుకుని, రాగ తాళాలతో స్వరపరచి, పుస్తక రూపంగా పొందు పరచడం, ఈనాటి నా ధ్యేయం.

కళాత్మకమైన జానపద వాఙ్మయం అంతటిలోనూ, అధికంగా ఆత్మీయత (సెంటిమెంట్) కలిగి, ప్రజాబాహుళ్యానికి హితమై, సన్నిహిత మైనవీ, సాహిత్య, సంగీత, సంస్కారము గలవీ స్త్రీలపాటలు.

స్త్రీల పాటలు రెండు తెగలు. పల్లెల్లోని జానపద స్త్రీలు పాడుకునేవి, పట్టణాల్లోని నాగరిక స్త్రీలు పాడుకునేవి. ఈ పాటలు తెలుగునాటి మే సంగీత సాహిత్య సంపద. ఆ సంపదలో రత్నాలు పెళ్ళిపాటలు. నేను ప్రచురించిన స్త్రీల పాటలలో మొదటి సంపుటం ఈ వన్నెవన్నెల పెళ్ళి పాటలే.

రెండవ సంపుటంలో, మేలుకొలుపులు, లాలిపాటలు, వృత్తిపాటలు, కోలాటం పాటలు, గొబ్బిపాటలు ప్రచురించాను. ఈ పాటలు ప్రాచీనమైనవి. అరుదైనవి.

మూడవ సంపుటంలో, పండుగలు, పూజలు - పాటలు ప్రచురించాను. నాల్గవ పుస్తకంలో, సంవాదాలు, సాంప్రదాయపు పాటలు, ఈ అయిదవ సంపుటిలో మంగళహారతులు. ఈ పాటలలో ఎక్కువ పాటలు ఐహికమైనవి. ఇవన్నీ చాలావరకు నాగరకగల స్త్రీలు పాడుకునేవే, వృత్తి పాటలు, కొన్ని పండుగ పాటలు మినహా, రెండు మూడు సంపుటాలలో పాటలన్నీ ఆధ్యాత్యకమైనవే.

ఈ పాటలు నేను దాదాపు 45, 50 సంవత్సరాల క్రిందట సేకరించినవే. స్వరం వ్రాసి ప్రచురించడం మాత్రమే ఇప్పుడు చేసిన పని. ఈ సేకరణ ఒక సంస్థ కోసం లేదా ఉద్యోగం కోసం చేసినపని కాదు. ఈ పాటలు నా కిష్టం. ఈ సేకరణ ఉద్యమంగా మారింది. స్త్రీ పాటలలో చాలా వరకు పల్లెలలోనూ, పట్టణాలలోనూ, కాస్త విద్యా సంస్కారాలుకల స్త్రీలు

ఎక్కువగా పాడుకునేవి. అందువల్ల వీటి సాహిత్యము బాగుండటమేకాక, సంగీతము కూడా మరీ పల్లెటూరి జానపద బాణీలోకాక, శాస్త్రీయ రాగాలలో ఉంటుంది. కొన్నిపాటలు పూర్తిరాగాలలో ఉండవు. ఆ రాగచ్ఛాయలు మాత్రమే తెలుస్తూ ఉంటాయి. జానపద గేయాలలో అన్యస్వర ప్రయోగాలు కూడా ఉంటూంటాయి. ఆరోహణావరోహణములు పూర్తిగా లేక, రాగ చ్ఛాయలు మాత్రమే కన్పడే పాటలకు మాత్రం ఫలానా రాగస్వరాలు అని వ్రాశాను. వృత్తిపాటలు, కొన్ని పండుగల (పల్లెటూళ్ళలో) పాటలు మాత్రం ఫక్కా జానపద గేయాల ధోరణిలో ఉంటాయి. ఒక్కొక్కప్పుడు కొన్ని పాటలు చిన్న చిన్న మార్పులతో ఒకేవరుస (ట్యూన్)లో ఉంటూంటాయి. ఇన్ని పాటలు దాదాపు ఒక్కలాగున్నా యేమిటని మనం అనుకోకూడదు. అవి వాళ్ళ మనస్తత్వాలకి నచ్చిన వరుస లన్నమాట. చాలా పాటలలో, పల్లవి ఎలాగుంటుందో, మిగిలిన పాటంతా అదే వరుసలో ఉంటుంది. జానపద గేయానికి పల్లవిప్రాణం అదే దాని ప్రత్యేకత. పల్లవిని పదేపదే ఆలపించినా వినుగెత్తం. సులభమైన స్వరాల కలయికతో వీనుల విందుగా ఉంటుంది.

నేను ప్రచురించిన స్త్రీల పాటలు సంపుటాల్లో అయిదవది ఈ మంగళ హారతులు. సృష్ట్యాది నుంచీ భారతనారికి మంగళహారతులతో గాఢమైన అనుబంధం ఉంది. హైందవ సామాజిక వ్యవస్థలో, గృహాన్ని చక్కదిద్ది నడిపించేది గృహిణి. పవిత్రమైన, ప్రధానమైన ఆ బాధ్యతను యుగ యుగాల నుంచీ వహిస్తూ భరిస్తూ వస్తూన్న భారత స్త్రీ తన నిర్వహణలో నడుస్తూన్న గృహంలోని సభ్యులందరికీ మంగళం జరగాలనీ అంటే, శుభం కలగాలనీ కోరుకోవడం రివాజైపోయింది. అందుకే మంగళహారతుల్ని తరచుగా స్త్రీలే ఎక్కువగా పాడతారు. అన్ని శుభకార్యాలు, అన్ని నోములూ, వ్రతాలూ, పూజలూ, సంగీత కచేరీలు, మంగళహారతులు పాడాకే ముగింపుకు వస్తాయి.

మంగళ హారతులు స్త్రీల దైనందిన జీవితంతో పెనవేసుకు పోయిన కళాఖండాలుగా రూపొందాయి. ఈ మంగళ హారతులు లెక్కలేనన్ని

ఉన్నాయి. వాటిలో సంగీతానికి ప్రాముఖ్యం ఉన్న కొన్నిటినిమాత్రమే ఈ సంపుటంలో పొందుపరచాను. ఈ పాటల్లో చాలావాటికి సాంప్రదాయపు పూర్వపు వరుసలే ఉన్నాయి. కొన్నింటికి నాకు వరుసలు దొరకలేదు. వాటికి మాత్రం నేను సాంప్రదాయపు బాణీలోనే వరుసలు కూర్చవలసి వచ్చింది. అందుకు నన్ను మన్నించగోరుతాను.

నా కృషిని సహృదయంతో గ్రహించి పరిచయ వాక్యాలు వ్రాసిన కళాసాహిత్యవేత్తలు 'సంగీతకళానిధి' శ్రీమతి డి.కె.పట్టమ్మాళ్ గారికి, ప్రశంస వాక్యాలు వ్రాసిన సంగీత విద్వాంసులు శ్రీమతి ముక్త, శ్రీమతులు రాధా జయలక్ష్మి, కుమారి శ్రీరంగం గోపాలరత్నం గార్లకు, సాహిత్య విదుషీమణులు, శ్రీమతి రామలక్ష్మి ఆరుద్ర, శ్రీమతి మాలతీ చందూర్, శ్రీమతి డాక్టర్ నిర్మలా దేవిగార్లకు కృతజ్ఞతాభివందనాలు.

అమెరికాలో ఉన్నా, మన సాంప్రదాయాన్ని, మన పాటల్నీ మరచి పోకుండా, నాకు కొన్ని, మంగళ హారతులిచ్చిన అంబటిపూడి శ్రీహరి, తాతపూడి హైమవతిగార్లకు, రాజ్యలక్ష్మిగారికీ, తన పేరు వేయవద్దంటూ ఎన్నో పాటలిచ్చిన నా వియ్యపురాలు లీలగారికీ, ఆమె అక్కగారు మంత్రాల సీతామహలక్ష్మమ్మగారికీ నా కృతజ్ఞతలు.

ఈ పుస్తకానికి వన్నెలు పెట్టే త్రివర్ణ ముఖచిత్రం చిత్రించిన సుప్రసిద్ధ చిత్రకారుడు శ్రీ బాపుగారికి నా కృతజ్ఞతలు.

**- అనసూయ**

# అలనాటి ఆశీస్సులు

**ఓమ్**

లలితసంగీత సాహిత్య కళలయందుఁ
బారముంగన్న కాంతవన్ ప్రతిథిఁ గాంచి,
ఆయు రారోగ్య ముఖ్య భాగ్యంబు లంది,
తల్లి! అనసూయ! ధాత్రి వర్థిల్లు మమ్మ!

మీ నాన్నగారు
**ఎం॥ వెం॥ ల॥ నరసింహరావు**
16-5-38

**ఓమ్**

మధూ దయంలో మంచి ముహూర్తం!
మాధవీ లతకు పెళ్లి!
మాధవి పెళ్లికి మల్లీ కేతకి
మందారం పేరంటాళ్లు!
కొమ్మ కొమ్మ కొక సన్నాయీ!
రెమ్మ రెమ్మ కొక గవాయీ!
కొమ్మా రెమ్మా కలిసీ మామిడి
గుబురంతా ఒకటే హాయీ!
నందన మంతా పందిరియైతే
మస్సృణ కిసాలయ మండప మైతే
మాధవీ లతకు మాధవదేవుడు
మంగళసూత్రం కడతాడు !!
నూటయెనిమిది పాటలేనా వ్రాస్తా!

పేట పేటలను మూలగానే చేస్తా !
చిన్న తల్లికి పెళ్ళి చేసేటి సమయాన
చిన్న తల్లికి నేనెయిస్తా!

నీ మామయ్య
**కృష్ణశాస్త్రి**
మద్రాసు: గోపాలరెడ్డిగారు
(పెళ్ళిరోజుల్లో !)

లలితానూన కలా కలాప జనితోల్లాస ప్రదాత్యంతక
క్రమలసత్ సుస్వర శుద్ధమై, సరసశుంభద్భావ సంశోభితో
జ్జ్వల భాషా సముపేతమై, నియమ సంబద్ధంబు నౌ గాన మ
త్యలఘు ప్రక్రియ నిన్వరించు, ననసూయా, మామకాశీస్సుచే

**ము॥ వెంకట్రావు**
9-1-40

ఆనాడు ఈనాడు ఏనాడు గూడ
ఈవంక ఆవంక ఇరువంక లందు
పలుకమ్మ మనయిళ్ల కొలువు వచ్చింది
పాటతో పదముతో ఆట లాడింది
తలపోయు మమ్మ తాతల గొప్పతనము
గరువాన తలయెత్తి తిరుగవే తల్లి

నీ రామం అన్నయ్య
**కాకినాడ**
22-4-40

పరభృత కంఠమంజుల రవంబొ, ఝరీకల నిస్వనంబొ, బం
భరకుల నాదమో యను భ్రమం గలిగించెడు నీ వికస్వర
స్వరమది యెన్ని జన్మముల భాగ్యమొ; వీనుల సోకి మేనులం
బరవశముంచొనర్చు విన.వారికి కర్ణసుధాభిషేకమై

**వేదుల సత్యనారాయణ శాస్త్రి**

రవ్వల్ రాలును కంఠమెత్తు నెడలన్ రాగమ్ము్నే దీయాబో
పువ్వుంజల్లులు కొట్టినట్లగును నిన్ బోలంగ నీ కాలమం
దెవ్వారల్ గలరమ్మ నా ప్రియకుమారీ! పూర్వజన్మాన ఏ
పువ్వుల్ తోడుత పూజ జేసితివొ దేవున్ పండె పుణ్యంబిటుల్

**మాధవపెద్ది బుచ్చి సుందరరామ శాస్త్రి**

తీయన తీయనై గళము తీపులకోపుల యందగింపులో
పాయలు పాయలై వలపు పాటలు తెచ్చుమంపులో
కోయల నిగ్గుగా మలచుకొన్నది సన్నది నీదు సొంపులో
హాయిగ హాయిగా ఇమిడెనా! అనసూయకు గొంతువంపులో

**సంపత్**
6-8-44

చక్కని విద్యయున్ గుణము సర్వజనాదర శ్లాఘ్య వృత్తమున్
అక్కజమైన ధీమహిమ అద్భుతగాన కళా ప్రకాశముల్
చక్కని దైవభక్తియును సుందరి నీకిల గల్గునట్లుగా
నిక్కము నేను గోరెదను నిండు మనంబున నెల్లవేళలన్

కనుపర్తి వరలక్ష్మమ్మ
1-2-42, బాపట్ల

'తొమారి రాగిణి జీవనకుంజె బాజె జేనొసదా బాజెగో'

**రవీంద్రుడు**

కవిసామ్రాట్టు కృష్ణశాస్త్రిగారి 'కన్నీటి'ని నావంటి గణనాతీతమయిన దగ్ధహృదయములందు అంతర్వాహినిగా ప్రవహింపజేసి శాంతశీతలత్వమును ప్రసారించిందమ్మా, నీగాన మాధుర్యము

May this tribe increase

**నాభి జగన్నాధరావు**
(50వ జన్మదినము 27-8-40)

అనసూయా

నీవు పాడితే! కడపరాయి కరుగుతుంది(! బ్రహ్మ చెముడు గులాబీ పూలు పూస్తుంది! శ్మశానంలో చంటి పిల్లల ఏడుపు వినబడుతుంది. హంతకుడు పశ్చాత్తాపాన్ని చూపుతాడు. నీ పాట అహల్య అయితే నీ శాపంలో పాషాణాన్ని నీ నిదుర పళ్లెరంలో కలల కర్పూరం వెలిగించి ఇచ్చిన యీ అతివాస్తవికుడు యిచ్చిన నీరాజనం అందుకుంటావొ లోకంతో పాటు ఆర్పుతానంటావొ.

**నారాయణబాబు**

చిరంజీవి అనసూయా!

మధురమూర్తి - నా కళాదేవి చిరునవ్వు నీ గాత్రంలో తొలకరించి, ప్రౌఢహృదయాలను పులకరించు -గాత.

క్యాంపు
కాకినాడ
28-12-42

నీ మామ
**స్థానం**

అభినవ సరస్వతీదేవివై కుమారి
మధుర గాంధర్వ కళ నసామాన్య నాగ
ఆంధ్ర మహిళా ప్రతిభా భారతాంబరమున
శ్రేష్ఠ నక్షత్రమై వెల్గ జేయుమమ్మ.
Stronger than the dark is light
Stronger than the wrong is right

మీ అక్క
**జ్ఞానాంబ**

అనసూయ నీ గళమ్మంత రాంతరములో
స్వనియించె స్వనియించె స్వర్ణకింకిణులహో

**మల్లవరపు విశ్వేశ్వరరావు**

# విషయసూచిక


| | పాట | పుట |
|---|---|---|
| 1. | జయ జయ హారతి | 1 |
| 2. | జయ మంగళం శుభ మంగళం | 2 |
| 3. | సంగీత లోలా నందుని బాలా | 3 |
| 4. | హారతి గైకొను అరమర శాయక | 4 |
| 5. | జయ జయ హారతి జయ వరలక్ష్మి | 5 |
| 6. | హారతి గైకొనుమా శ్రీరామచంద్ర | 6 |
| 7. | క్షీరాబ్ధి శయనా శృంగార మోహన | 7 |
| 8. | హారతి మీరేల ఇవ్వరే | 9 |
| 9. | శ్రీ రాధాపతే మంగళం | 11 |
| 10. | హారతి కృపామతీ | 13 |
| 11. | రామచంద్రా నీకు కర్పూర హారతిస్తును | 14 |
| 12. | బాలుడా నీకిదే హారతి | 16 |
| 13. | మంగళ హారతిదిగో మహరాజ రాజపుత్రి | 17 |
| 14. | హారతు లేసేరమ్మ | 19 |
| 15. | రాజా శుభ మంగళం | 21 |
| 16. | ఇదే హారతి నీకు రమణ | 23 |
| 17. | రామచంద్రాయ జనకరాజ మనోహరాయ | 25 |
| 18. | వరాల తండ్రికి మంగళం | 27 |
| 19. | మంగళ మిదిగో మందర ధరా | 29 |
| 20. | రామా కర్పూర హారతి గైకొనుమా | 30 |
| 21. | శ్రీరామా గొను కర్పూర హారతిదిగొ | 31 |
| 22. | మానినిరో మాధవునకు మంగళం | 33 |

| పాట | | పుట |
|---|---|---|
| 23. | రంగా నీకిదె మంగళం | 35 |
| 24. | దేవి త్రినైనాం | 37 |
| 25. | రమణి మంగళ మనరే | 39 |
| 26. | మంగళ మిదె మాతా అన్నపూర్ణ | 41 |
| 27. | కోరిన హారతుల్ గోవిందునకు | 43 |
| 28. | కర్పూరహారతుల్ కరుణతో గైకొను | 45 |
| 29. | ధీరునకు వనధి గంభీరునకు | 46 |
| 30. | అంబా జగదంబా | 48 |
| 31. | హారతిదిగో శ్రీపార్వతి | 51 |
| 32. | కేశవా హారతి గొను | 53 |
| 33. | మంగళ హారతిదేరా | 55 |
| 34. | మంగళమే శంభు రాణి | 57 |
| 35. | రాణి భారతి శర్వాణీ భారతి | 59 |
| 36. | రమణి నీ కిదిగోనె రతనాల హారతి | 60 |
| 37. | శ్రీ రంగమణికిని శ్రితకల్పవల్లికిని | 62 |
| 38. | కోటి సూర్య సమప్రకాశ | 64 |
| 39. | మంగళం ధీరునకు | 65 |
| 40. | ఆహా సుకుమారీ | 68 |
| 41. | నిరాకర నిరంజనా | 70 |
| 42. | రాధా మనోహర హారతిదేరా | 73 |
| 43. | హారతి గొనుమా కమలాలయ | 75 |
| 44. | మంగళ మని పాడరే రాజేంద్రునకు | 78 |
| 45. | చెలులార హారతులు చెలమితో నొసగరే | 80 |
| 46. | మంగళం భవతుతే | 82 |

| | పాట | పుట |
|---|---|---|
| 47. | సుందరి శుభ వదన | 83 |
| 48. | మాధవ గొనుమా మంగళ హారతి | 85 |
| 49. | పకపక నవ్వుచు | 87 |
| 50. | రమా రమణ గొనుమా | 89 |
| 51. | మంగళ గౌరికి | 91 |
| 52. | మంగళ మనరే మీ రంగనామణులార | 92 |
| 53. | మంగళ హారతిదే ఓ అనసూయాదేవి | 94 |
| 54. | మణి మాణిక్యాంబ నీకు మహిత మంగళం | 97 |
| 55. | మంగళ హారతిదేరా | 98 |
| 56. | రామా రాఘవ జయమంగళం | 100 |
| 57. | సీతా సమేతాయ | 103 |
| 58. | మంగళ హారతిదో మందరోద్ధారకరా | 105 |
| 59. | హారతు లివ్వరె నారీమణులార | 107 |
| 60. | ఘల్లుఘల్లున పాద గజ్జెలందెలు మ్రోయ | 109 |
| 61. | రామ రామయని రమణులు స్మరియించి | 112 |
| 62. | దేదీప్యమాన విగ్రహ గొను దీపహారతి | 114 |

# మంగళ హారతులు

## ఆనంద భైరవి - ఆదితాళం

; , స స స సా । స మ గ మ । పా , , ।

జ య జ యా । హా - ర - । తీ - - ।

; , ప ప ప సా । ని ద ని ద । పా , ,

జ న నీ - । పా - ర్వ - । తీ - -

; , గ గ మ పా - మ మ ప మ । గా , ,

శ ర ణు శు । ద్ధి - మ - । తీ - -

; , గ మ ప మ ప । గ రి గ రి । సా , , ॥

శ ం క రు ని । ప్రి య స - । తీ - - ॥

## పాట

(1) జయ జయ హారతీ । జననీ పార్వతీ
శరణు శుద్ధి మతీ । శంకరుని ప్రియసతీ
॥జయజయ॥

(2) సుందర వదన । సురనుత చరణ
వందన మంటిని వాదము ఏలనే
॥జయజయ॥

(3) నగరాజ బాలశ్రీ । నారద సురపాల
నగుమోముతో బాల నన్నేలు మీవేళ
॥జయజయ॥

(4) ఓంబీజ వాసినీ । ఓంకార రూపిణీ
ఆంమ్రాజ్య కారుణీ సామ్రాజ్య పోషిణీ
॥జయజయ॥

# జయ మంగళం శుభ మంగళం

## యదుకుల కాంభోజి - ఆదితాళం

| | | | |
|---|---|---|---|
| స స స రి | మ మ మా | గ గ గ మ | ప ప పా |
| జ య మం | - గ ళం | శు భ మం | - గ ళం |
| ప ద ప ద | స స సా | ని ని ద ప | ద ప పా |
| నంద న ం | - ద నా | నీ కు మం | - గ ళం |
| పా ద స ద స | స ని ని ద | ద ప మ గ | గ రి రీ |
| జ య - మ ం | - గ ళ ం | శు భ మం | - గ ళం |
| స స స రి | ప మ మ ప | గ మ గ రి | గ రి సా ॥ |
| నంద నం | - ద నా - । | నీ కు మ ం | - గ ళ ం ॥ |

### పాట

జయ మంగళం శుభ మంగళం
నంద నందనా నీకు మంగళం
జయ మంగళం శుభ మంగళం
నంద నందనా నీకు మంగళం

నేను పాడగా నరు లాడగా
నీవు వేడ్కతొా జగ మేలగ
కను లారగ నిను చూడగ
జాల నైతిర కృష్ణ బాలక ॥

యదు భూషణా మృదుభాషణ
కమలేక్షణా విమలాక్షణా
లోకమోహన శుఖయోచనా
శుభకారణ నీకు మంగళం ॥

# సంగీత లోలా నందుని బాలా

## యమన్ కల్యాణి - ఆదితాళం

సా స స । సా పా । ని స రి రి । స రి స ని దా

సం గీ త । లో లా । నం దు ని । బా - - లా

ని ని రి రి । గ రి గ ద పా । గ గ గ మ । రీ సా ॥

మం ం గ ళ । హా । ర - తి । గొను మీ - । వే ళా

గ గ రి గ । పా ప ప । మ ప దా । ప మ ని ద ద ప పా

అ ం గ న । లం ద రు - శృం గా । ర - మ్ము - గా

గా గ గ । గా గ మ రి గ । గ ద పా , మ । గ మ గ రి సా॥

బ ం గ రు । ప ళ్లె ర ము ను । గొ ని - పా । డా - - - ॥

### పాట

పల్లవి

సంగీత లోలా నందుని బాలా
మంగళ హారతి గొను మీవేళా ॥

చరణం(1)

అంగన లందరు శృంగారమ్ముగ
బంగరు పళ్లెరమును గొని పాడ ॥

(2)

దేవేంద్రుండు శిలా వర్షమ్ము
ధేనువులన్నిటి పై కురియింపగ కృష్ణ ॥

(3)

గోవర్ధన గిరి గోటితో ఎత్తి
గోపాలకులను గాచిన కృష్ణ ॥

(4)

శిశుపాలునకును చెలియను ఇచ్చుట
సద్విధంబని నుడివెడి జనముల

(5)

వసుధీశులలో వంచన చేయక
వనిత రుక్మిణిని వేగ పరిణయమాడిన కృష్ణ ॥

# హారతి గైకొను అరమర శాయక

## యమన్ కల్యాణి - ఆదితాళం

## ('సంగీత లోలా నందుని బాలా' - వలె)

### పాట

పల్లవి హారతిగైకొను అరమర శాయక
ఆశ్రిత పాలా శ్రీరామచంద్ర ॥హారతి॥

చరణం (1) శివుని విల్లు విరచి, సీతను పెండ్లి ఆడి
పరశురాముని భంగ పరచిన శ్రీరామా ॥హారతి॥

(2) లక్ష్మణ సోదర తక్షణం బేగియు
ఈస్థితి లోన ఇక దయచూడు ॥హారతి॥

(3) అచ్యుతా ! అహల్యా శాప పరిహారా
సీతా మనోహర శ్రీరామచంద్రా ॥హారతి॥

# జయ జయ హారతి జయ వరలక్ష్మి

## పున్నాగవరాళి - ఆదితాళం

| | | | |
|---|---|---|---|
| ; రి రి | , ప మా | మ గ రీ | సా సా |
| జ య | - జ య | హా - - | ర తి |
| ; స స | , స సా | రీ ; | సా రి గ రి , గ |
| జ య | - వ ర | ల | క్ష్మీ - - - - |
| ; రి రి | , మ మా | పా ; | దా పా |
| జ య | - జ య । | మం | గ ళ |
| మ మ పా | ; , ప | మా ప మ గ రి | రి స సా ॥ |
| మ - మ్మా | - - భ | వా - - | నీ - ॥ |

చరణం :-

| | | | |
|---|---|---|---|
| ; రి మ | , మ మా | ; , ప | మ గ రీ |
| ప తి | - త పా | - - వ | నీ - - |
| ; రి గ | , మ పా | నీ ; | , ద పా |
| పా - | ప వి | మో - | - చ నీ |
| ; రి మ | , ప పా | పా ; | దా పా |
| ప ర | , మ కృ | పా - | క రీ |
| మా మా ప మ | మ గ రీ | సా ; | స రి గా |
| ద యా - - | - - క | రీ - | అం బా ॥ |

## పాట

పల్లవి :- జయ జయ హారతి జయవరలక్ష్మి
జయ జయ మంగళ మమ్మా భవాని ॥జయ జయ॥

చరణం :- (1) పతిత పావనీ పాప విమోచనీ
పరమ కృపాకరి దయాకరీ అంబా ॥జయ జయ॥

(2) ఇనకోటి సంకాశ వంశాభరణీ
మాతా మహేశ్వరి మము బ్రోవవమ్మా ॥జయ జయ॥

# హారతి గైకొనుమా శ్రీరామచంద్ర

## కానడరాగం - ఆదితాళం

; ని సా ని సా । రీ , , । పా మా

హా - ర తి । గై - - । కొ ను

గా , , । ; మా । రీ గ రి । సా సా ॥

మా - - । శ్రీ । రా మా - । చం ద్రా ॥

, రి రీ । , మ మా । సా , , । దా పా

క - । ర్పూ ర । హా - - ర తీ

, మ పా । ద పా , । మ ప ద వ । మ గ రి స ॥

క రు । ణ తో । గై - - - । కొ - ను ॥

; ని స । రి రీ , । రీ , , । పా మా

క ని క ర । ము ం చు

గా , , । ; మ మ । రీ గ రి । స స సా ॥

మా । కౌ స -. ల్యా । త న యా

## పాట

హారతి గైకొనుమా శ్రీరామచంద్ర ॥హారతి॥

(1) కర్పూర హారతి కరుణతో గైకొను
కనికర ముంచుమా కౌసల్య తనయా ॥హారతి॥

(2) మంగళ హారతి మహిమతో గైకొని
మరి మరి మము బ్రోవ దశరథ తనయా ॥ ॥హారతి॥

# క్షీరాబ్ధి శయనా శృంగార నయనా

## హరికాంభోజి - ఆదితాళం

| | | | |
|---|---|---|---|
| సా సా , స | సస సా సరి | సా నీ , ద | పా ద ప గ మ |
| క్షీ రా బ్ధి | శ య నా - | శృం గా ర | న య - నా - |
| , ద స నీ ద | పా ద ప మ గ | మ ప పా | , , , , ‖ |
| కా - రు ణ్య | ద ను - జ - | మ ర్ద నా | - - - - |
| , గ గ రి | గ మ పా | , గ గ గ రి | గా , మ పా |
| ప ర మ | పు రు షా | స ర సి జ లో చ నా | |
| , గా గ మ | గ రి గ రి | సా , , | , , , , ‖ |
| హా ర తి | గై - కొ ను | మా - | - - - - ‖ |

క్షీరాబ్ధి శయనా శృంగార నయనా
కారుణ్య దనుజ మర్దనా
పరమ పురుషా సరసిజ లోచనా
హారతి గైకొనుమా ‖ క్షీరాబ్ధిశయనా‖

(2) ముని యాగమును గాచి గౌతమసతి బ్రోచి
త్రినేత్రుని విల్లు విరచి
మురియుచు సీత పరిణయంబై
అయోధ్య చేరిన రాఘవా ‖ క్షీరాబ్ధిశయనా‖

(3) పరాత్పరుడవని స్మరియించితిని నిను
కరుణింత కలుగ దాయేను
హరి హరి కేశవా అచ్యుత మాధవా
హారామ నిన్ను నే వేడెదన్ ॥ క్షీరాబ్ధిశయనా॥

(4) అండజ వాహనా పుండరీకాక్షా,
నీ అండ చేరిన వారిని బ్రోవుమా
పరమపురుషా సరసిజలోచనా
హారతి గైకొనుమా ॥ క్షీరాబ్ధిశయనా॥

# హారతి మీరేల ఇవ్వరే

## ఆనందభైరవి - మిశ్రచాపు

పల్లవి :-

గా మ - పా మా ।గా రి - ప ప ప గ రి గ

హా ర తీ మీ ।రే ల ఇ - వ్వా - - -

రి గా - పా ప ప ।మ గ పి - రి గ మ మ ॥గామ॥

రే - - అం ।బ - కూ మం గ ళ ॥హారతి॥

చరణం :-

పా ని - పా ప మ ।ప ని ని - సా సప

హా ర తీ మీ - ।రే - ల ఇ వ్వ రె

నీ స - రీ గ రి ।ని ని ని - స స స ప

జ్ఞా న వి ద్య ల ।కె - ల్ల ప్ర బ ల ము

పా స - సా సా ।ప ని రి స ని - ద ని పా

లీ ల తో ప ది ।యా - - రు వ న్నె ల

గా మ - పా ద ప మా ప మ। గా రి - రి గ మ మ ॥గామ॥

మే లి మీ - - బం - ।గా రు త - ల్లి కి ॥హారతి॥

## పాట

(1) హారతి మీరేల ఇవ్వరే
అంబకు మంగళ ॥హారతి॥
హారతి మీరేల ఇవ్వరె
జ్ఞాన విద్యల కెల్ల ప్రబలము
లీలతో పదియారు వన్నెల
మేలిమి బంగారు తల్లికి ॥హారతి॥

(2) **పాదములకు పూజచేయరే**
**మాతల్లి కిపుడు**
**పారిజాతపు హారతివ్వరే**
**హారములు, మొలనూలు గజ్జలు,**
**రవల పాపిడి, ముక్కుపుడకలు,**
**సమయముగ ధరియించు తల్లికి** ॥హారతి॥

(3) ఇంత పరాకేలనే యమ్మా
రుద్రుని దేవి
చెంతనుండి పూజసేయరే
శంకరి ఓంకార రూపిణి
కుంకుమాక్షిత అలంకారికి
పొంకమైన అలంకారికి ॥హారతి॥

(4) లక్షవత్తుల జ్యోతి కూర్చరే
మాతల్లి కిపుడూ
పచ్చల పళ్ళెమున ఉంచరే
ఓంకారంబుగ నుండు వేదాక్షరంబై
రాక్షస సంహార కిపుడు
ముచ్చటలంగ పాడుకొనుచు ॥హారతి॥

# శ్రీ రాధాపతే మంగళం

## సింధుభైరవి - ఆదితాళం

పల్లవి :-

గమ॥ పదపా। ;, మ ।గా, రి ।గపమగ
శ్రీ -॥ రా - ధా। - - ప ।తే - - ।మంగ
రి గ సా - సా , , । , , , ,। , సా ధ
ళం - । - - - । - - । ఓ -
స గ గా। ; మా । పా; । ప ద దప
ధీ - రా। గం । భీ ।రా - - -
పద సని। ని ద ప ప । ద ప పా । గ గా మ॥
సుం దా। - - ర ।సుకు । మా ర ॥

చరణం :-

; దా ।దా దా ।నిదదా। , దమా
వే ।దా గో ।చరుడ। - వు
దని సా। ;గ రి ।సా , , । , , ,
నీ - వే। - క ।దా - । ।- - -
; సా ।గరిగా ।సా రీ ।నీసా
మో - ।- దమూ । తో - ।నను
పానీ ।సరిససాని । దా ; ।పా , ,॥
బ్రో - ।వా - - । రా ।దా - -
పదపా। ; సస ।నిదనీ ।దద
రా - దా ।- దయ ।రా - దా - ।ఇక
పదనిదానినిదా ।దపామ ।గరిగా॥
రా - దా ।- - మ ।రా - ।ద - -॥

# పాట

పల్లవి:- శ్రీ రాధాపతే మంగళం
ఓధీరా గంభీరా సుందర సుకుమార ॥

చరణం:- (1) వేద గోచరుడవు నీవే కదా
మోదముతో నన్ను బ్రోవ రారా
రాదా, దయరాదా, ఇక రాదా మర్యాద ॥ ॥రాధాపతే॥

(2) సుందర ధర నీగు సౌందర్యము
పొందుగ పర్ణింప నా సాధ్యమా
ఆనందా ఓనందా గోవిందా ముకుందా ॥ ॥రాధాపతే॥

(3) ధరలోన మైసూరు పురములోన
దరి చేర్చుకో నన్ను దాసుడను
రాతిని నాతిగ చేసిన శ్రీరాము ॥రాధాపతే॥

# హారతి కృపామతీ

## కాపి - ఆదితాళం

సా మ గ మా । పా, ప । మ ప మా ద ప పా । గా ప ప

హా - - ర । తీ కృ । । పా - - - మ । తీ లోక

సా గా రి । నీ సా గ రి । సా , , । , , స ని ॥

ర క్షైక । దీ క్షా - మ । తీ - - । - జ య ॥హారతీ॥

ప ప పా । మ గ మా । గ గా రి । గమాప

ఇం ది రా । సుం దరీ డెందంబు । నొందింప

। ని ని సా గ రి । సా ; , , , ,

సందే హ । మును బొంద । కే - । - - -

పా స స సా । ని ద నీద । మా ప నీ ద । సా సు గ రి స ॥

ఇం దుమ తి । వే - వే గ । కా పా - డ । వే - - -

పా స స సా । ని ద ని ద । పదదప మపపమ । గా, రి స స ॥

ఇం దుమ తీ । వే - వే గ । కా - - పా - డ । వేజయ ॥హారతీ॥

## పాట

పల్లవి :- హారతీ కృపామతీ, లోక
రక్షైక దీక్షామతీ - జయ ॥హారతీ॥

చరణం:- ఇందిరా సుందరీ డెందంబు నొందింప
సందేహమును బొందకే
ఇందుమతి వేవేగ కాపాడవే - జయ ॥హారతీ॥

# రామచంద్రా నీకు కర్పూర హారతిస్తును

## శంకరాభరణం - మిశ్రచాపు

రీ గ - రి గ మా । గారి - స స ని స

రా మ చం ద్రా । నీ కు క - ర్పూ ర

రీ రి - రీ రి గ । మా ప - మా ప మ గా ॥

హా ర తి స్తును । గై కొ నూ - - - ॥రామ॥

సా స - సా స ని । ద ద ని - ద ప ప ప

పా ము మీ ద ను । - ప వ్వ ళిం చి న

రీ రి - రీ రిగ । మ మ ప - మా ప మ గా ॥

స్వామి ని న్నిక । మ రు వ నూ - - - ॥రామ॥

## పాట

రామచంద్రా నీకు కర్పూర

హారతిస్తును గైకొనూ

పాము మీదను పవ్వళించిన

స్వామి నిన్నిక మరువను ॥రామచంద్రా॥

(2) ఎన్ని విధముల సన్నుతించిన

కన్నులకు కనుపించవా

నన్నుగన్న తండ్రి నీవని

విన్నవించిన బ్రోవవా ॥రామచంద్రా॥

(3) కోపమేలను దాపుచేరితి
పాపముల నెడబావరా
తామరసాక్ష నీదు పదములు
తప్పకను భజియింతురా ॥రామచంద్రా॥

(4) పన్నగ గజరాజు నేలిన
భక్తివత్సలు డందురూ
నన్ను రక్షణ సేయకుండిన
నమ్మ, నీ కథ లన్నియూ ॥రామచంద్రా॥

# బాలుడా నీకిదే హారతి

**రామచంద్రా నీకు కర్పూర హారతి - వలె**

**శంకరాభరణం - మిశ్రచాపు**

(1) బాలుడా నీకిదే హారతి
సుగుణ బాలుడవై వర్థిల్లుమా ॥బాలుడా॥

చాలగ దేవ దేవుల కొలుచుచు
శాశ్వత సుఖముల నొందుమా ॥బాలుడా॥

(2) విద్యాధికుల వెలయుచు విద్యల
వేగమె నేర్చి సుఖింపుమా
ఘనమతివై విద్యా గురువుల యెడ
కడు భక్తిని చెల్లింపుమా ॥బాలుడా॥

(3) ఆయుర్భాగ్యము నొంది ధరిత్రిని
అఖిల సుఖముల నొందుమా
కృత్యం బైన సనాతనంబు మును
హితమతి తోడ చరింపుమా ॥బాలుడా॥

(4) జననీ జనకుల ఆజ్ఞల నెల్ల
సతతము తలను ధరింపుమా
పాయని దేహారోగ్య సుఖముల
నిత్యముగ బడసి వర్థిల్లుమా ॥బాలుడా॥

(5) బంధు జనాదరణంబు నీకు, ఇల
పాత్రుడవై చరియింపుమా
బంధ విమోచన పరమాత్ముని
కడు భక్తిని చెల్లింపుమా ॥బాలుడా॥

# మంగళ హారతిదిగో మహారాజ రాజపుత్రీ

### పిలుస్వరాలు - ఆదితాళం

; స రి । స ని ధా సా । , స ని స । రి గ రీ

మం గ ళా - - హా - ర - తి ఇ ది గో

; రి గ । మా సా ।, రి గ ప । మ గ గా రీ ॥

మ హ రా జా - రా - జ పు - - త్రీ ॥

; స ప । పా పా । , ప ప మ । ప ద ప ద ని ద

సా - వి త్రి - వ ర ము న - నూ -

పా మ ప । మా మ స । , రి గ ప । మ గ గా రీ ॥

- పు - ట్టీ - న - - దా - న వ - - మ్మా ॥

## పాట

(1) మంగళా హారతిదిగో
మహారాజ రాజపుత్రీ
సావిత్రి వరమునను
పుట్టిన దానవమ్మ ॥మంగళ॥

(2) ప్రాయమొచ్చినది మొదలు
సత్యవంతే భర్తయని
ప్రతిజ్ఞ చేసి నీవు
నెరవేర్చ గలిగినావు ॥మంగళ॥

(3) భర్త ప్రాణం భద్రపరచి
యముని వెంటాడినావు
చాలా బాధలను పొంది
సౌభాగ్యమును పొందినావు ॥మంగళ॥

(4) అంధులైన అత్తమామలకు
పుత్రులేని తండ్రి కొరకు
ధర్మదేవుని మెప్పించి
భర్తను బ్రతికించినావు ॥మంగళ॥

# హారతు లేసేరమ్మా

## ఖరజా రాగం - ఝంపె తాళం

సా గా మ ।పా ద మ ।

హా రా తు లే సే ర

పా , , , ।, , , పా

మ్మా - - - - శ్రీ

ప ద స సా ।ని ద నీ ద

వే - ణు గో పా - లు ని

గా మా ప ।మా గ స స ॥

బో లే టి త ము ్మ న కు ॥హారతులు॥

ప ద నీ ద ।ప ప ద మ మ

త - మ్మి ట్లు జూ - కా - లు

మ ప గ గ మ।ని ద ద పా

త ళ త ళ ల మె ర య గా

ప మ ప స స।ని ద నీ ద

వ - న్నె చ క్క ని చు క్క

ప ద పా మ ।గా రి స స

చి - న్నా రి త ము్మనకు ॥హారతులు॥

# పాట

హారతు లేసేరమ్మా - శ్రీ
వేణు గోపాలుని బోలేటి తమ్ముునకు

(1) తమ్మిట్లు, జూకాలు, తళతళ మెరయగ
వన్నె చక్కని చుక్క చిన్నారి తమ్ముునకు ॥హారతులు॥

(2) కాళ్ళ గజ్జలు ఘల్లు ఘల్లున మ్రోయగ
చిట్టి పాదాలతో చిందాడే తమ్ముునకు ॥హారతులు॥

(3) వెయ్యి నూట పదహార్లు వెయ్యవలెనె గాని
కొద్దిగా వేస్తేను కోపగిస్తా మేమొ ॥హారతులు॥

# రాజా శుభ మంగళం

## సింధుభైరవిరాగం - ఆదితాళం

గ మ పా ।, మ । గా , స । రి ని

రా - జా - శు భ మం - గ

సా - - , , , , , , ॥

ళం — — — ॥

గ మ పా ।, మ । గా , స । రి ని

రా - జా - శు భ మం - గ

సా - - । । । స రి । స ని । స గ గా

ళం - ఆ - శ్రి త క - ల్ప

గ మ పా ।, మ । గా , స । రి ని

భూ । జా - జ య మం । - గ

సా , , ।, , ।, , ।, ,

ళం - - - - -

గ మ ని ద ।, ద ని । సా ।, స

రా - జ । రా జా - కి

స రి । గ రి । రి స । స స

రీ । ట - మ ణి గ ణ

| | | | |
|---|---|---|---|
| దరిపా | ।, పా ద।, మ | ।, , | |
| తే - జా | - పా ద - స | ।, , | |
| పదపా | ।, సని । దపపా | । గగామ | ॥ |
| రా - జ | - మ - హా - - | రా - జ | ॥రాజా॥ |

## పాట

రాజా శుభమంగళం అశ్రితకల్ప
భూజా జయమంగళం ॥

(1) రాజ రాజ కిరీట మణిగణ
తేజ పాద సరోజ మహరాజ ॥రాజా॥

(2) సంగీత గానలోల పండిత
జన సంఘు సదుణ శీలనా ॥రాజా॥

(3) మంగయాంబా తనయ రావు కుమార
వెంకట సూర్యరాయా ॥రాజా॥

## ఇదే హారతి నీకు రమణ రమణా

### జంగ్లారాగం - ఆదితాళం

, ప రి మా । పా ద మ । ప ని ద ని ప ద । మ ప మ గ గ రి

ఇ - దే హా ర తి నీ - - కు ర మ ణ ర - మ

గ ప ప, మ । , ప ద పా । మ గ రి గ ప । రి ని పా

ణ - వి శ్వ - జ గ దీ శా - ప ర మే - శా

, ప రి మ । పా ద ని । పా ని ప ని ని । ద ని ద ద పా ॥

వే - డు చుంటి ని ఓ వెం - క । టే - - - శా ॥

, మ మ , ప ప । , ద ద ని ద । , ద ని పా । ని గ రి గ పా

గు రు - డ వు - ప్ర భు డ వు - ఘ ను డ వు నీ - - -వే

, ని నీ రి రి ప । ని ద పా ద మ । మ ప ద మ ప ప । మ గ రి గ ప ॥

శ ర । ణం టి - ని క రు ణిం - - - చ వే - - -॥

### పాట

ఇదే హారతి నీకు రమణ రమణా
విశ్వ జగదీశా పరమేశా
వేడుచుంటిని ఓ వెంకటేశా ॥ఇదేహారతి ॥

(1) గురుడవు ప్రభుడవు ఘనుడవు నీవే
శరణంటిని కరుణించవే ॥ఇదేహారతి ॥

(2) కోపమేల పాపుని పై కోరితి
జాగు శాయకురా వినోద ॥ఇదేహారతి ॥

(3) మంగాపురమున శృంగారించిన
బంగరు మేడలో నుండేటి నీవు ॥ఇదేహారతి ॥

(4) సువర్ణమాలిక జోతుల హారతి
ఏడుకొండలపై వెలసిన నీవే ॥ఇదేహారతి ॥

(5) శంఖుచక్ర గదాశాలివి నీవే
దీనుల పాలిట దిక్కునీవని వేడుచు ॥ఇదేహారతి ॥

# రామచంద్రాయ జనకరాజ మనోహరాయ

, సా రి స స ని ధా ధ స స ని

రా మ చ ం - ద్రా య జ న క

సా రి గ మా గ గ రి సా ని

రా జ మ నో హ రా రా య

సా రి సా స ని ధా ధ స ప ప

మా మ కా - - భీ ష్ట దా - - య

ప ప ద సా రి సా , , , ,

మ హి త మం గ ళం - - - -

## పాట

(1) రామ చంద్రాయ జనక
రాజత మనోహరరాయ
మామ కాభీష్టదాయ ॥మహిత మంగళం॥

(2) కౌసలేయాయ మంద
హాసదాన పోషకాయ
వానవాది వినుత, సర్వ ॥దాయ మంగళం॥

(3) చారు కుంకు మోపేత
చందనాది చర్చితాయ
హారకటక శోభితాయ ॥ భూరి మంగళం॥

(4) లలిత రత్న కుండలాయ
తులసీ వన మాలికాయ
జలజ సదృశ దేహాయ ॥చారు మంగళం।

(5) దేవకీ పుత్రాయ
దేవ దేవోత్తమాయ
భావజా గురువరాయ ॥భవ్య మంగళం॥

(6) పుండరీ కాక్షాయ
పూర్ణ చంద్రాననాయ
అండజ వాహనాయ ॥అతుల మంగళం॥

(7) రాజ విమల రూపాయ
వివిధ వేదాంత వేద్యాయ
సుముఖ చిత్రప్రకాశితాయ ॥ శుభ మంగళం॥

(8) రామదాస మృదుల హృదయ
తామరస నివాసాయ
స్వామి భద్రగిరి పరాయ ॥చారు మంగళం॥

# వరాల తండ్రికి మంగళం

## కేదార - ఆదితాళం

ప ని పా మ । ప మ గా గ రి । పా రి గ - గ పా,

వ రా ల తం - డ్రి కి మంగ - ళం -

ప ని పా మ । ప మ గా గ రి । పా రి గ । గ ప గ మ ప ని

ళ ం మా - -

ప ని పా మ । ప మ గా గ రి । పా రి గ । గ పా, ॥

వ జ్రా ల త ం - డ్రి కి మం - గ ళ ం - ॥

పా ప మ గ మ । ప ని ప ప । ప గ గ రి పా । ప ని పా ని ప

బి రా - - న క రి వ రు మొ - రా లి ం చి న

పా రి ప । పా ప ని ప ని । ని రి ప ని పా ప మ । గా గ రి ప రి పా

ము ద్దు ల ము రా - - రి తం - డ్రి కి మంగ - ళం

గా గ రి । పా రి ప ప ప - ని రి ప ని పా ప మ । గా గ రిప రి పా ॥

ముద్దుల మురా - - త ం - - డ్రికి - మంగ - ళ - ॥

## పాట

(1) వరాల తండ్రికి మంగళం - మా
వజ్రాల తండ్రికి మంగళం ॥
బిరాన కరివరు మొరాలించిన
ముద్దుల మురారి తండ్రికి ॥మంగళం॥

(2) తీరౌ గోదావరి తీరంబున
చారు సుందర భద్ర శైలంబున
మరి సీతామనో విహారు డైనట్టి
మా శ్రీరామ చంద్రునకు ॥మంగళం॥

(3) భూవలయమున జనులు భావింపగా - బల్
రీవి నలమేల్మంగ సేవింపగా
పావనమైన శేష పర్యంక మందు
వెలసిన శ్రీ వెంకటప్పకు ॥మంగళం॥

(4) ప్రాపయి దాసులనెల్ల పాలించుచు ఎంతొ
దాపై నాగేశ్వరుని కరుణించుచూ
మాపాల గల శ్రీ వ్రేపల్లెపుర
రాజ గోపాల కృష్ణునకు ॥మంగళం॥

# మంగళ మిదిగో మందర ధరా

## హరికాంభోజి - మిశ్రచాపు

స రి - గా గా । గ మా - రీ గా

మ ం గ ళ మి ది గో -

గ మా - పా పా । గ ప మ మ గ రి గ

మ ం ద ర ధ - - రా - - -

గ మా - పా పా । ప దా - స ని ని ద

మ ధు సూ ద నా - ధ - ర -

ప ద ప - మా మ ప । గ రి సా రి - గా గా ॥

మా - - ట లిం - కే - - - లా - ॥

### పాట

(1) మంగళ మిదిగో । మందర ధరా
మధుసూదనా ధర । మాట లింకేలా ॥ మంగళమిదిగో॥

(2) మత్స్యావతార । కూర్మావతార
రక్షించుము రా । రామావతారా ॥ మంగళమిదిగో॥

(3) కర్పూర హారతి । కరుణతో గైకొను
కౌసల్య తనయా । కరిరాజ వరదా ॥ మంగళమిదిగో॥

(4) గోవింద శౌరీ । గోపాల కృష్ణ
గోవర్ధ నోద్ధర । కాచి రక్షించరా ॥ మంగళమిదిగో॥

# రామా కర్పూర హారతి గైకొనుమా

### సింధుభైరవి - ఆది

, ప మ । మా । మ ప దా - ప మ ।

రా - మా క - - ర్పూ ర

గ రి గా - , మ । గ రి - స ని పా ।

హా - ర తి గై - కొ ను మా ॥

, ప ప -. ప ప । ప ప - ప ప ।

సో - ద రు లి - ద్ద రు

ప ద - ప మ । గ మ ప ద - ప మ ॥

లే - డి కో న - ము - పో యె

, ప మ - మ మ । మ ప దా - ప మ మా

ఆ - మా య రా - - వ ణు డు

గ రి గా - మ మ । గ రి - స ని పా ॥

ఆ - సీ - త ను । కొ ని పో యె ॥

## పాట

పల్లవి :- రామా కర్పూర హారతి గైకొనుమా ॥రామా॥

చరణం:- (1) సోదరు లిద్దరు లేడి కోనము పోయె
ఆ మాయ రావణుడు ఆ సీతను కొనిపోయె ॥రామా॥

(2) పర్ణశాలకు పోయి వెదకి చూచిన గాని
తరుణి గానక తల్లడిల్లిన శ్రీరామ ॥రామా॥

# శ్రీరామా గొను కర్పూర హారతిదిగో

## సింధుభైరవి - ఆదితాళం

స ప ॥ పా ప ద । ప మ గ రి । గా మా । గ మ ప ద

శ్రీ - రా మా - - గొ ను - క ర్పూ రా - - -

ప మ గ మా , గ రి స । సా ; । ; నీ

- - హా - - ర తి ది గో - - - సీ

స గ గా । గ స నీ । సా గా । గ మ ప ద

తా - దే - వి కీ ము త్యా లా - - -

ప మ గ మా , గ రి స । సా ; । ; దా

- - హా - - ర తి ది గో - - - ని

దా ద మ । దా ద ని । సా సా । ; స గ

త్య ని - రా - మ య - భృ -

రి సా , । నీ ని స । సా సా । ; , స

త్యు ల - బ్రో వ - రా ర - - స

పా పా । పా ప ద । ప మ గ రి । గా మా

త్య స్వ రూపా - - గొ ను - స ర్వే

గ మ ప ద । ప మ గ మా , గ రి స । సా , , ॥

శా - - - - - హా - - ర తి ది గో - ॥

# పాట

శ్రీరామా గొను కర్పూర హారతిదిగో
సీతాదేవికి ముత్యాల హారతిదిగో

చరణం: - (1) నిత్య నిరామయ భృత్యుల బ్రోవరార
సత్య స్వరూపా గొను సర్వేశా హారతిదిగో ॥శ్రీరామా॥

(2) బోధ నందన గమన ఆది మధ్యాంత శూన్య
వాద భేద విహీన పరమాత్మా హారతిదిగో ॥శ్రీరామా॥

వెంకట శివగురుని శంక లేక బ్రోవ
వెంకట రంగనాయ కిచ్చిన హారతిదే ॥శ్రీరామా॥

# మానినిరో మాధవునకు మంగళంబు

## హరికాంభోజ - త్రిశ్రం

ప ప ప । పా ద । పా ని । ద ని ద

మా ని ని రో - మా ధ వు న కు

ప ద ప - మ మమ గ । రి గ మ । గ మా

మంగ ళం బ నీ । కొ ని యా డ గా

రీ గ । రి రి స । రీ గ । మా ప

మా న వ తు లు కూ డి వే గ

మా గ । రి రి రి । గా స । స స స

దీ న జ ను ల బ్రో వు మ ను చు

పా మ । గ రి రి । గా స । స స స

గా న లో ల గా ర వి ం చు

## పాట

(1) మానినిరో మాధవునకు
మంగళంబని కొనియాడగా
కొనియాడగా
మానవతులు కూడి వేగ
దీన జనుల బ్రోవు మనుచు
గానలోల గారవించు ॥మానిని॥

(2) మకరి చేత చిక్కి హరి
మొరలు పెట్టగా తికమకలై
సకలాత్ముడు వేగ వచ్చి
సకలానుత శస్త్రమున
మకరి ద్రుంచి కరి గాచిన ॥మానిని॥

(3) అంబ తపసి వెగలు బుద్ధి
అంబరీషుని శపియింపగ
శపియింపగ
డంబ మనుచు చక్ర బంటి
కుంభినీ తన యార్చితులకు
సంబ్రమమును కలిగించును ॥మానిని॥

(4) తులువ లైన కౌరవులు
వలువ లొల్వగ కరుణ గల్గి
కరుణ గల్గి
కలత తీర్చి పిలువక - తా
తరలి వచ్చి వలువ లిచ్చి
వలువ లిచ్చి వగ బాపిన ॥మానిని॥

# రంగా నీకిదె మంగళం

## మోహనరాగం - ఆదితాళం

; గ గా రి - పా ప ధ ।  పా రి । గా గగ

- రం - గా వీ కి దె మం గ ళం క స్తూ

రి , గ గా రి । పా ప రి ।, గ వ గా రి । పా , , ॥

రి రంగా - నీ కి దె మం గ - ళం - ॥

పా వ గ । వ వ వ వ । వ వ దా వ ద । స స స స

రంగా - ఖ గ రాట్ ర ం గా - - క లుష వి

ద రి సా రి । ద స పా ద । గ వ ద రి రి స । ద వ గ రి వ స ।

భ ం గా - త వ మోహ నాం గా - - వ - య్యా - రి ॥

### పాట

రంగా నీకిదె మంగళం - కస్తూరి
రంగా నీకిదె మంగళం ॥

(1) రంగా ఖగరాట్ తురంగా కలుష వి
భంగా తవ మోహనాంగా - వయ్యారి ॥రంగా॥

(2) హారీ విబుధ విహారీ ఉభయ
కావేరీ తీర విహారీ - వయ్యారి ॥రంగా॥

(3) అన్నా యితరుల నన్నెవరు - నీ
కన్న నను బ్రోవుమన్నా - వయ్యారి ॥రంగా॥

(4) లీలా శేషాంశు లీలా కరుణాల
వాలాజగ త్పరిపాలా - వయ్యారి ॥రంగా॥

(5) అయ్యా వరము మా కియ్య నిను నమ్మి
తయ్య నను బ్రోవుమయ్య - వయ్యారి ॥రంగా॥

(6) హాసా ఘన చిద్విలాసా శేషాచల
దాసార్చిత పరమేశా - వయ్యారి

# దేవీ త్రినైనాం

## శంకరాభరణ స్వరాలు - త్రిశ్రం

స స గ రి । గ మ పా । ప ద నీ ద । ప మ ప

దే - వి త్రి నై నా ం ది - వ్యసు కృ తీ -

గా రి । స రి గా రి । సా, । , , ,

ది వ్య హా - - ర తీ - - -

సా స । ని ద ని । సా , । , , ,

ది వ్య హా - ర తీ - - -

నీ ద । ప ద నీ ద । పా , । , , ,

ది వ్య హా - ర తీ - - -

మా మ । మ గ మ । ప దా । ప మ ప

ది వ్య హా - ర తీ - స తీ -

గా రి । స రి గా రి । సా , । , , ,

తుంగ హా - ర తీ - - - -

## పాట

(1) దేవీత్రి నైనాం
దివ్య సుకృతీ ॥
దివ్య హారతీ

దివ్య హారతీ
దివ్య హారతీ
దివ్య హారతీ - సతీ
తుంగ హారతీ ॥

(2) జగము లేల
చాలునుగా
చరణయుగళికీ ॥
చరణయుగళికీ
చరణయుగళికీ
చరణయుగళికీ - సతీ
పంచయుగళికీ

(3) సరస మాంబా
ఆశ్రిత వరా
సరస గుణగణా ॥
సరస గుణగణా
సరస గుణగణా
సరస గుణగణా - సతీ
సర్వగుణగణా ॥

# రమణి మంగళ మనరే

## వసంతరాగం - త్రిశ్రగతి ఆది

| | | | |
|---|---|---|---|
| స స స | మ మ మ | దా ని | సా , |
| ర మ ణి | మంగ ళ | మా న | రే - |
| స రి | సా స ని | ద మా | ద మ గ ॥ |
| క మ | లా ల య | కు - | ఇ ట - ॥ |
| స స మ | మ మ మ | గ మ ద | మ దా |
| స మ ద | కుం జ ర | యా - న | కు - |
| స స స | స స ని | ద మ ద | ని సా |
| స క ల | సు కృ త | వి ధా - | న కు |
| స గ̇ గ̇ | గ̇ మ̇ గ̇ | రి̇ స స | సా , |
| క మ ల | రి పు బిం | బా - న | కు - |
| రి̇ స నీ | స ని దా ద ద ని ద మా, మ దా ని స | | |
| క - ర | క - మ ల ధ త్రా - - - ణి మా న కు | | |

## పాట

పల్లవి:- రమణి మంగళ మానరే
కమలాలయకు ఇట ॥రమణి॥

(1) సమద కుంజర యానకు
సకల సుకృత విధానకు

కమల రిపు బింబానకు
కర కమల ముకుళ భక్తాభిమానకు ॥రమణి॥

(2) లలిత పల్లవ పాణికి
నీల జలధర నిభ వేణికీ
జలజ లోచను రాణికి
సాధు సుగుణ శ్రేణికి ॥రమణి॥

(3) కలుము లీనెడు మొలక నవ్వుల
కలికికి తలిరుబోణికి
సారస దళ నేత్రికి - సౌమ్య
చారు శోభన గాత్రికి ॥రమణి॥

(4) భూరి కరుణా ధాత్రికి
సర్వ వనితా మైత్రికి
క్రూరభవ త్రికాల మిత్రకు
క్షీరపారావార పుత్రికి ॥రమణి॥

(5) పోషితాఖిల లోకకూ
దురిత తాపన రాగకూ
శేష దాసా వన సరోరుహ
శ్రీకరావళి కమల లోకకు ॥రమణి॥

# మంగళ మిదే మాతా అన్నపూర్ణ

## పుష్పలతిక - ఆదితాళం

; ; ; రి మా పా సా , ని

మం గ ళా - మి

సా ; ; స రి స ని పా పా ప మ

దే - మా - తా - - అ న్న -

రి గా గ రి స రి రి , రి , గ రి

పూ - - ర్ణ - - రం గ - ని -

సా , పా , స ని స నీ పా , ప మ

సో - దా - - రి మంగ ళా ం బ -

రి గ గ రి పా ॥

నీ - కూ - - ॥ మంగ ॥

; ; ; పా పా , ని పా పా

వి శ్వ జ న ని

రి రి రి పా రి , ప రి మా రి

నీ - దూ వి శ్వ - మే - - ది

గ రి పా , పా రి రి రి రి గ గ రి స ని

కా - దు వి - శ్వ - - మూ - లా -

పా , పా , పా వ పీ పా , వ మ

రా పి వి శ్వ - నా - థు -

రి గ గ రి సా ॥

రా - ణి - - ॥

## పాట

మంగళమిదే మాతా అన్నపూర్ణ
రంగని సోదరి మంగళాంబ నీకు ॥మంగళమిదే॥

(1) విశ్వ జనని నీదు విశ్వ మేది కాదు
విశ్వముల రాసి విశ్వనాధు రాణి ॥మంగళమిదే॥

(2) సాక్షిరూపిణివి మోక్షదాయనివి - మహ
లక్ష్మి నామొర విను విశాలాక్షి తల్లి ॥మంగళమిదే॥

(3) సారసాక్షి నన్ను కరుణించి బ్రోవు
వారణాసి పురి గౌరి భారతాంబ ॥మంగళమిదే॥

(4) మానసమున నీదు ధ్యాన మెపుడు మరువ,
దాసురాల విదే మంగళంబు నీకు ॥మంగళమిదే॥

## కోరిన హారతుల్ గోవిందునకు

### కాపిరాగం - ఆదితాళం

వ ని న రి । గ రి పా । ని దని । వ మ పా

కో - - - రి వ హా - - ర తు ల్

, గ మా । ద వ పా। గా రీ । న ని పా

గో - విం - - దు వ కు - ను

; మా । గా మా । పా వీ । మా పా

కో - మ లాం గు లు

; ని వ । గా , రి । పా , , । , , , ,

గూ - డి వ్యా రే - - - - -

; రి గ । రి వ ని వ । రి , , । గా రి

గో - - - కు ల మ ం దు నా

; పా । గ రి గా । వ వరి । నీ పా

గో - వ - ర్ధ వ ం బె త్తి

; మా । గా మా । పా వీ । మా పా

కా చి ర క్షిం చి వ శ్రీ

; ని వ । గా , రి । పా , , । , , , ,

కాం ం తు వ కూ - - - - -

# పాట

పల్లవి :- కోరిన హారతుల్ గోవిందునకు
కోమలాంగులు గూడివ్వరే ॥

అనుపల్లవి:- పద్మ నాభునకు పాటలు పాడిన
పాపము లన్నియు తొలగునుగా ॥

చరణం :- గోకులమందున గోవర్ధనంబెత్తి
కాచి రక్షించిన శ్రీకాంతునకు ॥

# కర్పూర హారతుల్ కరుణతో గైకొను

**కాపి - ఆదితాళం**

**(కోరిన హారతుల్ వలె)**

## పాట

కర్పూర హారతుల్ కరుణతొ గైకొను
కమల నాభున కివ్వరే ॥

చరణం (1) ఖగ వాహనుండె కాళింగి మర్దనుండె
కంస సంహరుడె శౌరీ ॥

(2) శ్రీరమానాయక కోరిభజించెద
నేరము లెంచకు శౌరీ ॥

(3) పంకజ లోచన సామజవరద
సన్మోహ హృదయ శౌరీ ॥

# ధీరునకు వనధి గంభీరునకు

### పున్నాగవరాళి - మిశ్రచాపు

గా , రి రి పా । వ వ రి పా వ రి

ధీ - రు న కూ । వ వ ధి గం - -

గా రి వవ పా ।పా రి వ రి వ రి

ధీ - రు న కూ । దు ష్ట వం - - -

పా మ మ మ మా । మ మ వ <u>మా వ మ</u> గ రి

హా - రు న కూ । ఘ న మ ణీ - - - - -

గా , గ మ వ ద । పా , , , , ,   ॥

హా - రు - న - । కూ - - - -

గ గ రి గ మ పా । పా , పా పా

హా - ర - క । ర్యా - రా వి

వ ని ద వ పా ,। పా వ <u>ద వ మా</u> మ గ మ

హా - ర హి - । ర వ తీ - - ర తా -

<u>పా ద వ</u> మ గ రి రి వ । వ వ గ రి వ రి <u>ని</u>

రా - - శి - కీ - । ర్తి - ని - - -

గా , గ మ వ ద । పా , , , , ,   ॥

హా - రు - న - । కూ - - - -   ॥

## పాట

(1) ధీరునకు వనధి గంభీరునకు
దుష్ట సంహారునకు ఘనమణీ హారునకునూ
హార కర్పూర నీహార హీర పటీర
తారాళి కీర్తి విస్తారునకునూ ॥
॥జయమంగళం నిత్య శుభమంగళం॥

(2) మంగళము రామునకు మహిళ శుభదామునకు
మంగళము సీతా సమేతునకునూ
మంగళము సుర మకుట మణి లలిత పాదునకు
మంగళము క్షీరాబ్ధి మందిరునకూ ॥
॥జయమంగళం నిత్య శుభమంగళం॥

(3) ఆద్యునకు బ్రహ్మాది వేద్యునకు
దుర్మద భేద్యునకు భవరుజా వైద్యునకునూ
సద్యోఫల ప్రదున కాద్యంత రహితునకు
విద్యా వివేక జన హృద్యునకూ
॥జయమంగళం నిత్య శుభమంగళం॥

(4) జైత్రునకు సౌమిత్రి మిత్రునకు
భక్తవన చైత్రునకు నవ పద్మ నేత్రునకునూ
మిత్ర వంశాబ్ధి సన్మిత్రునకు సుర వినుత
పాత్రునకు జగ దవని సూత్రునకునూ ॥
॥జయమంగళం నిత్య శుభమంగళం॥

# అంబా జగదంబా అంబా కంబు కంఠి

## బౌళి - త్రిశ్రగతి

ప ద సా సా । స ని దా పా । గా పా దా । ప ద స ని ద ప

అ ం బా జ గ । ద ం బా - । అం బా కం । బు - క ం ఠి -

గా పా , ద । పా ద ప ప గ । గా పా దా । , , , , , ,

అం బా - ఫ । లా ధా - రి - । శాం భ వీ । - - - - -

గా పా దా । సా సా సా । స రి స రి గ రి । సా సా సా

అ ం బు జ । వే రా ణీ । అ లి వే - ణీ - । శం క రి

పా ద రి సా । స స స ని ద ప । ప ద స ని ద ప । గా పా దా

కంబు - కం । ధ రి ని - న్ను - క ను గొంటి - । ఈ శ్వ రీ

; స రి గా । రీ గా పా । , , , , , , । ప ద పా గా

మంగ ళం । మం గ ళం । - - - । శ - ర్వా ణీ

గా రీ సా । స రి గా రీ । సా , , , , । , , , , , ॥

నీ కూ - । మ ం గా - । ళ ం - - । - - - - -

### పాట

(1) అంబా జగదంబా, అంబా కంబు కంఠి
అంబా ఫలదారి శాంభవీ
అంబుజవే రాణి అలివేణి శంకరి
కంబు కంధరి నిన్ను కనుగొంటి ఈశ్వరి ॥
మంగళం మంగళం
శర్వాణీ నీకు మంగళం ॥

(2) తళుక్కు చెక్కుల కాంతి ధగ ధగ మెరయగ
మొల్క నవ్వుల ముద్దు గుల్క గనూ
చిలుక పలుకు లయినా కులుకుచు నున్నట్టి
చిల్కల కొలికి కలికి బంగరు బొమ్మ ॥
మంగళం మంగళం
శర్వాణీ నీకు మంగళం ॥

(3) సరిగంచు చీరయు జాబిలి రవికెయు
సిరు లొప్ప మల్లెల విరిదండలు
పరిమళ గంధంబు పచ్చికస్తూరి నలది
భక్తుల రక్షించే బాల చాముండీ ॥
మంగళం మంగళం
శర్వాణీ నీకు మంగళం ॥

(4) గజ్జెలందెలు ఘల్లు ఘల్లున మ్రోయగ
ఉద్యుత మేలేటి మోహనాంగి
ఆ విద్య నాలింపు ఆటలు పాటలు
సజ్జా పై కూర్చున్న చాముండికాదేవి ॥
మంగళం మంగళం
శర్వాణీ నీకు మంగళం ॥

(5) సందిట దండాలు జతల తాయితులు
కందువ నవరత్న కంకణాలు
అందమై కనిపించు చంద్రహారములు
పొందుగా దాల్చిన పూబోడి ఈశ్వరి ॥
మంగళం మంగళం
శర్వాణీ నీకు మంగళం ॥

(6) క్రౌంచ పర్వతమందు గ్రక్కున వెలసిన
మంజు భాషలు దెలసి మురియుచునూ
అంచయానలు అపుడు హారతులివ్వగ
సజ్జాపై కూర్చున్న చాముండికాదేవి ॥
మంగళం మంగళం
శర్వాణీ నీకు మంగళం ॥

(7) పచ్చకమ్మలు పసిడి తాయతులు
హైచ్చెన సొమ్ములు వేడ్క మీరా
గుత్తంపు సరులతో కుచ్చుల ముంగర
హెచ్చు రూపము గనుచు ముచ్చట దీర ॥
మంగళం మంగళం
శర్వాణీ నీకు మంగళం ॥

(8) బాజా భజంత్రీలు పంచమ స్వరమును
తేజమయిన మంచి దివిటీలతో
రాజలక్ష్మిని గూడి సభను నాట్యములాడె
రాజ వీధులు తిరిగె రాజరాజేశ్వరి ॥
మంగళం మంగళం
శర్వాణీ నీకు మంగళం ॥

(9) అమరావతి పట్నమందు శృంగారించి
విభవముతో కృష్ణా తీరమందు
అమరేశ్వరుని గూడి ఆనంద లీలతొ
చెలగు చున్నట్టి చాముండికాదేవి ॥
మంగళం మంగళం
శర్వాణీ నీకు మంగళం ॥

# హారతిదిగో శ్రీ పార్వతి

## కాపిరాగం - త్రిశ్రగతిఆది

పా, మ ద ప । గ గ గా, రి । ని సా స గ రి । సా, , , ॥

హా - రా - - । తి ది గో - । శ్రీ - పా - ర్వ । తీ - - ॥

సా గా గా । మా , మా మ । గ మ పా , గ । మా , , ,

కా పా డ । వే మ మ్ము । కా త్యా - య । నీ - - -

చరణం:-

మ ప ప ని నీ । ని స పా , స

ము ర హ - రు రా - ణీ - -

ని స రి రి గ రి । స ని పా , ,

మా - పా - లి - జ న నీ , ,

నీ స రి గ గ । గ గ గ గా రి

పూ - ర్ణే ం దు బి ం బా న న

సా రి గ రీ । స ని సా , ,

పు వ్వు - - బో - ణీ , ,

పా స స సా । నీ ద ద ని ప

సా ర సా క్షి మ మ్మ బ్రో - వ

గ మ పా ద ప । మా ప మ గ రి సా

జా ల మే - ల నే - - - - - -

## పాట

హారతిదిగో శ్రీ పార్వతీ
కాపాడవే మమ్ము కాత్యాయనీ

(1) మురహరు రాణీ మా పాలి జననీ
పూర్ణేందు బింబానన పువ్వుబోణీ
సారసాక్షి మమ్ము బ్రోవ జాలమేలనే ॥హారతిదిగో॥

(2) వాదమేల నమ్మా వారిజ ముఖి
కదంబ వనవాసినీ కామిత ఫలదాయినీ,
మందయాన సుందరేశుని మనోహరిణీ॥ ॥హారతిదిగో॥

# కేశవా హారతి గొను

### ఉదయరవిచంద్రిక - మిశ్రచాపు

పల్లవి :-

గ మ పా మ - గ స స స । స ని పా ని - స స సా

కే - - శ - వా - యీ - । హా - - - ర తి గొ నూ

ని ని స - గా గ మ । గ మ పా మ - గ స ని స గ మ ॥

ఇ ం త కో ప ం । బే - - ల నో - హ - రి - ॥

చరణం :-

ప ని ని - సా సా । ని ని ప - ప ని నీ సా

ప న్న గే ం ద్ర । శ య న రా - - రా

ని స గా స - సా స స । ని ని ప - ప ని నీ సా

పా - - ప ము లె డ । బా - ప రా - - రా

స గ గ - మ ప మ గ సా । సా స - ని స గ స స ని పా

పా - రి జా - - - త పు ష్ప హ - ర - ణా - -

<u>ప స ని సా ని</u> - పా ప మ । <u>గ మ పా ప మ</u> -

రా - ధా - - రు క్మి ణి । వ - - ల్ల -

<u>గ మ ప మ</u> <u>గ స గ మ</u>

భా - - - - - - - - -

## పాట

కేశవా యీ హారతి గొను
ఇంత కోపం బేలనో హరి

(1) పన్నగేంద్ర శయన రా రా
పాపము లెడబాప రా రా
పారిజాత పుష్ప హరణ
రాధా రుక్మిణి వల్లభా ॥ కేశవా ॥

(2) కోప మటరా గోపబాలా
కోరితి నన్ గావరాదా
కరుణ తోడుత మమ్ము గావుము
గరుడ వాహన వేగమె రా ॥ కేశవా ॥

(3) వాసిగా యీ మాయ సాగర
పురము నందున నీ దేవ
దాసురాలను దోసి లొగ్గితి
ధర్మపాలన వీడకే ॥ కేశవా ॥

# మంగళ హారతిదేరా

## జంగ్లా-ఆది

పల్లవి :-

: మ రీ , మ మ । ప మ ప సా ని దా

మం ; గ ళ హా - రా - తి దే

పా ; । ; ద ప । మ ప ప మ । గ రి పా ॥

రా - - మా - రా - సు ం దా - రా

అనుపల్లవి :-

; ప ద । సా ; । సా రీ । స రి గా ।

రా - ధా - ర మ ణా - -

; రి గ రి స సా । ని స స ని । దా పా

ర - - మ్య గు ణా - - - కా రా

; రీ , మ మా । ప ద ద పా ని దా

ర క్షి ం చు స మ యా - మి దే

పా ; । ; ద ప । మ ప ప మ । గ రి పా ॥

రా - - రా - జేం - ద్రా - వి ను మా ॥

చరణం :-

, ; మా మ మా । పా ; । ని ద ని ద

వే ణు నా దా - ప్రి - యా -

; ని పా ప సా । ప ని రి ప పా । పా పా

వే - గ మే కా - పా - డ రా

; ప గా రి గా । సా రి । ని సా

వే - డి తి రా - ని న్ను

; నీ ; రి సా । ని ద పా । ద మ మా ॥

వే - వే - గ - మే రా - రా

## పాట

మంగళ హారతిదేరా మారా సుందరా
రాధా రమణా రమ్యగుణాకరా
రక్షించు సమయ మిదేరా రాజేంద్ర వినుతా

(1) వేణునాద ప్రియ వేగమె కాపాడరా
వేడితిరా నిన్ను వేవేగమె రా రా ॥ మంగళ

(2) గోకుల మందున గోపాలురతో గూడి
గోవర్థన మెత్తిన గోపాల బాల రా రా ॥ మంగళ ॥

(3) పదునాల్గు భువనముల్ బొజ్జ నిల్పిన తండ్రి
పాప విదుష్టుల చంపిన పన్నగ శయనా ॥ మంగళ ॥

(4) వైకుంఠ మందున వటపత్ర శాయివై
వామ భాగము నందు లక్ష్మితో గూడిన ॥ మంగళ ॥

# మంగళమే శంభు రాణీ

## హరికాంభోజి రాగస్వరాలు - త్రిశ్రగతి

, మ ప । మ మా । గా రి । గ మా

మం గ । ళ మే । శం భు । రా ణీ

గా రి । న సా । దా న । రి మా ॥

మా ని । ని యో । పూ వు । బో ణీ ॥

రీ రి । మ మ ప । దా ద । ద దా

భృం గ । కుం త ల । బ్రో వ । వ మ్మా

మ ప మ । ద పా । మా గ । రి గ సా ॥

పు - త్ర । డి బ ం । గా రు । బొ - మ్మా ॥

గం ప । మ మా । గా రి । గ మా

ని న్ను । గొ ల్చు । చుం టి । న మ్మా

గా రి । న సా । ధ̣ా న । రి మా

నీ దు । ద య । యుంచ । వ మ్మా

## పాట

పల్లవి :-

మంగళమే శంభు రాణీ
మానిని యో పూవు బోణీ ॥

**చరణం :-**

(1) భృంగ కుంతల బ్రోవవమ్మా
పుత్తడి బంగారు బొమ్మా
నిన్ను గొల్చు చుంటి నమ్మా
నీదు దయ యుంచవమ్మా ॥

(2) మల్లెపూలు సరులు తెచ్చి
మగువరొ నిను పూజింతు నమ్మా
ఉల్లము నందుంచవమ్మా
ముగుదరొ దయ యుంచవమ్మా ॥

(3) దోసి లొగ్గి యుంటి నమ్మా
దోసము లిక ఎంచకమ్మా
కాశీ విశ్వేశ్వరుని కొమ్మా
కనికరింప సమయ మమ్మా ॥

# రాణి భారతి శార్వాణి భారతి

## సింధుభైరవి - ఆదితాళం

, , సా । స ప పా । పా పా । పా , ,

రా ణీ - భా ర తీ

, , మా । మ ప దా । ప మ గా । రి గా ,

శా ర్వా - ణీ భా - - ర తీ -

, , సా । సా స రి । మ మ మా । మ ప ద ప

పా ణి లో - - చ నా గొ ను ము -

ప మ గ రి । గా సా । రి మ గా । స గ రీ

ఇ - దే - ము త్యా లా - - హా - -

స స ॥

ర తి ॥

## పాట

(1) రాణి భారతీ శార్వాణి భారతీ
పాణి లోచనా గొనుము ఇదే ముత్యాలహారతి ॥ రాణిభారతి ॥

(2) పల్లవీ ధరా మృదు పల్లవాధరా
మల్లెపూల సరు లొసగెద మగువ హారతి ॥ రాణిభారతి ॥

(3) మధుర భాషిణీ ఈ మందయాననే
సదా కాపవలెనే ముదం బొప్పగా ॥ రాణిభారతి ॥

## రమణి నీకిదుగోనె రతనాల హారతి

### కేదార - మిశ్రచాపు

, స స - సా గ రి గ గ । గ మ పా , - ప మ గా మ గ రీ

ర మ ణీ - - నీ - । కి - దు గో - - నే - -

, స స - రి గా రి స స । స స ని - ద నీ ద ప ప

ర త నా - - ల - । హా - ర తీ - - - - ।

, ప ప - పా స ని । ద ద ని - ద ప పా

హా - రా - తి । గై - - కొ - ని

రి రీ - రి రి రి గ । గ మ పా ప మ - గ రి స రీ స

అ ష్టై శ్వ - ర్య ము । లీ - - య - వే - - - -

, ప ప - ప మ గా గ మ । ప ని ద నీ , సా సా

ని దు రా - - కం । టి - కీ - లే క

, గ గ - గా గ రి । స రి స - సా సా

ని న్ను నే - - । ప్రా - - ర్థిం తు

, ప ప - ద రి స రి । స స ని - ద ప పా

న - న్ను - మ - । న్న న - చే - సి

, గ మ - పా ద ప ప మ । , గ రి - స రీ స స స

న ళి నా - - - క్షి । - వ ర షి - య వె

## పాట

**పల్లవి :-**

రమణీ నీకిదిగోనె । రతనాల హారతి
హారతి గైకొని । అష్టైశ్వర్యము లీయవే ॥ రమణి ॥

**చరణం :-**

(1) నిదుర కంటికి లేక । నిన్నునే ప్రార్థింతు
నన్ను మన్నన జేసి । నళినాక్షి వర మీయవే ॥ రమణి ॥

(2) అలరు బోణిరొ నీకు । అమరిన పూజలు
మహాలక్ష్మి మమ్ముబ్రోవు । మాదేవి మా మీద దయచూడు ॥ రమణి॥

(3) ఐదవతనము చాల । అతివ కోరితి నమ్మా
అలస్య మిక ఏల । అనతియ్యవె తల్లీ ॥రమణి॥

# శ్రీరంగ మణికిని శ్రితకల్ప వల్లికిని

## మధ్యమావతి - ఆదితాళం

; రి మ । పా పా । పా ని ని । ప మ పా

శ్రీ - రం గ మ ణి - కి - ని

; ప స । ని ని పా । పా ని ని । ప మ పా

శ్రి త క - ల్ప వ ల్లి - కి - నీ

; మా । ప ని పా । మా ప ని పా । మ రి రీ

చి త్త జు ని త ల్లి - కి - నీ

; రి ప । , మ రీ । రీ రి మ రీ । రి స సా ॥

శ్రీ - - స తీ కి ని - - - - -

; ని స । రీ రీ । రీ మ మ । రి స రీ

నా రీ శి రో - - మ ణి కీ

; రి ప । మా ప మ రీ । రీ మ మ । రి స రీ

న వ వ - - ద్మ పా - - ణి - కీ

; రి మ । పా ని ప । మా ప మ । మ రి రీ

న - న్నే - లు శ్రీ - - రం - గ

; రీ మ । పా ని ప ప మ । రీ రి స । సా , , ॥

నాం చా - - - రు న - కూ - - ॥

; ని స । రీ రీ । రీ , , । రి మ రీ

జ య మం గ ళం - మ - హో

సా ని̇ స । రీ రి స । సా , , । , , , , ॥
- త్స వ మం గ ళం - - - ॥

## పాట

శ్రీరంగమణికిని । శ్రితకల్ప వల్లికిని
చిత్తజుని తల్లికిని । శ్రీసతికిని
నారీ శిరోమణికి । నవ పద్మ పాణికి
నన్నేలు శ్రీరంగ । నాంచారునకు ॥

జయమంగళం మహోత్సవ మంగళం ॥

భుగభుగను మెరయు । కర్పూరంపు పరిమళము
ముదముగను జవాది । మేనలది
అగణితం బైనట్టి । హారములు ధరియించి
నగుచున్న శ్రీరంగ । నాంచారునకు ॥

జయమంగళం మహోత్సవ మంగళం ॥

కోట లేడును చుట్టు । కోవెలలు నూటారు
నాటుకొని కావేరి । నడుమ నున్న
నాటకుడు శ్రీరంగనాధు । వక్షము నందున
నటియించు శ్రీరంగ । నాంచారునకు ॥

జయమంగళం మహోత్సవ మంగళం ॥

బంగారు పళ్లెరములో । భాసిల్లు నవరత్న
శృంగారమైన । మంగళ హారతి
అంగీకరించి మాకు । అఖిల సంపద లొసంగు
రంగైన శ్రీరంగ । నాంచారునకు ॥

జయమంగళం మహోత్సవ మంగళం ॥

## కోటిసూర్య సమప్రకాశ కుంభ హారతి

### వసంత - త్రిశ్రగతి ఆది

సా స । మా మ । గ మ ద । ద మ మ

కో టి సూ ర్య స మ ప్ర కా - శ

దా ని । సా రి । సా , । సా ,

కుం భ హా ర తీ - - ॥

సా స । స స ని । ద ద ని । ద మ మ

సా టి లే - రు జ గ ము ల స -

స ని ద । గ మా గ రి । సా , । , , , ॥

ర్వే - శ హా - - ర తీ - - - - ॥

### పాట

కోటి సూర్య సమప్రకాశ
కుంభ హారతీ
సాటి లేరు జగముల
సర్వేశ హారతీ ॥ కోటిసూర్య ॥

మణి ఫణిభూషణులార
మంగళారతీ
గురు రహిత గుణ రహిత
కోటీశ హారతీ ॥ కోటిసూర్య ॥

పావన చరిత్రులార
పచ్చ లారతీ
దేవాది దేవ మీకు
దివ్య హారతి
॥ కోటిసూర్య ॥

# మంగళం ధీరునకు

## ఆరభి - త్రిశ్రగతి ఆదితాళం

దా , । ప పా । మ ప ప । ప పా

మంగ ళ ం ధీ - రు న కూ

మ ప ద ప । మా గ । స రి మా గ । రి రీ

అ - బ్ధి - గ ం భీ - - రు న కూ

రీ మ । ప దా । ద ద ద । ద దా

దు ష్ట స ం హా - రు న కూ

ద రి స । సా , । స ని దా ద । ని ద పా

ఘ న మ ణీ హా - - రు । న - కూ

స స ద । స రీ । రీ రీ । సా రి

హా - ర తి క ర్పూ ర నీ -

రి మ గ । రి గ రీ స । స సా । సా ,

హా - ర హా - ర ప టీ రా -

ద రి స । సా స । స ని ద । ని ద పా

తా - రా - శ కీ - ర్తి ఏ -

మ ప ద । ప మ గ । రి రి స । సా , ॥

సా - రు న కు - మ ం గ ళ ం ॥

# పాట

(1) మంగళం ధీరునకు
అబ్ధి గంభీరునకూ
దుష్ట సంహారునకూ
ఘన మణీ హారునకు ॥

హారతి కర్పూర - నీ
హార హార పటీర
తారాళి కీర్తి వి
స్తారునకు మంగళం ॥

(2) మంగళం రామునకు
మహిత శుభ నామునకు
మంగళం సీతా సమ
న్వితునకూ మంగళం ॥

సుర మకుట మణి కలిత
పాదునకు మంగళం
క్షీ రాబ్ధి మందిరునకు
జయ మంగళం ॥

(3) ఆర్యునకు బ్రహ్మాది
వేద్యునకు దుర్మదా
భేద్యునకు భవరుజా!
వైద్యునకు సర్వపాప

హరునకు సద్యఃఫల
ప్రదునకు ఆద్యంత
రహితునకు విద్యా
వివేక జన హృద్యునకు ॥

(4) జైత్రునకు సౌమిత్రి
మిత్రునకు భక్తవన
చైత్రునకు నవపద్మ
నేత్రునకు సూ - మిత్ర

వంశాబ్ధి సన్మిత్రునకు
సురవినుత పాత్రునకు
జగదవన సూత్రునకు
జయ మంగళం ॥

# ఆహా సుకుమారీ

## కల్యాణి - త్రిశ్రగతి ఆదితాళం

పల్లవి :-

సా సా స ని । ద ద ని పా ,

ఆ హా సు కు మా - రీ - -

ప ద ని ద ప మ । గా మ గా ,

గ ర ళ కం ఠు ని నా - రీ -

స స స రి రి రి । గ గ గ మా ,

కొ ను ము జ య - హా - ర తి దే

గ మ ప ద ని రీ । సా , , , , ॥

గౌ - - - - - రీ - - - - - ॥

చరణం :-

ద ద ద స స రీ । గా , , , ,

హ రు ని సు ద తి ఆ - - - -

స రి గ రి స ని । ద నీ దా ,

అం బై హృ ద యా - - - -

ద ద గ రి స స । స ని దా <u>గ ని ని ద</u>

ఆ - నం ద ము మె ర య ర - మ్మా

పా మ గ మ రి । గ మ ప ద <u>ని రీ సా</u>

హా ర తి దే - గౌ - - - - - రీ ॥

# పాట

**పల్లవి :-**

ఆహా సుకుమారీ
గరళ కంఠుని నారీ
కొనుము జయ హారతిదే
గౌరీ ॥ ఆహా ॥

**చరణం :-**

(1) హరుని సుదతి ఆ
అంబై హృదయా
నందము మెరయ రమ్మా
హారతిదే గౌరీ ॥ ఆహా ॥

(2) అందమైన వెండి పళ్లెరమున
అమరించితిమి అగవిధారి
భవ్య విచారి మోదమలర
హారతి గైకొను గౌరీ ॥ ఆహా ॥

# నిరాకారా నిరంజనా నీకు హారతీ

## పూరికల్యాణి - త్రిశ్రగతి ఆదితాళం

పల్లవి :-

ని స ని । ద ప మ । గ మ గ మ గా । రి సా

ని రా - కా - ర ని - రం - - జ నా

సా రి స స ధ । స రి గా రీ । మ రి గ । గా ,

నీ - - - కు హా - - ర తీ - - - -

ప ప ద । ప స స । స స స । స సా

మా - రా - - మ చ ం ద్రు ల కు

సా సా స ని । ద ని ని ద ప మ । గ మా , గా । గా ,

మ న సు - హా - ర - తీ - - - నా

గ మ ద ని రి ని । ద ని ని ద ప మ । గ మ గ రి సా । సా ,

మ - న సు - హా - - ర - తీ - - - - -

చరణం :-

, ప ప । పా ప । ప ప ద । పా,

ప ం చ భూ త ము ల ను ఐ దు

, మ పా ప । గ రి గ । రి గ మా ప మ గ రి । సా స

ప్ర మి ద గా - ను చే - - - సి నా కు

, స రి । గా గ । గ గ మ । రి గ గ

మిం చి పో యె గు ణ ము తీ - సి

, ప ప । పా ప । ప ప ని ద పా పా ప

మంచి వ త్తి వే - - - సి నా ను

ప ప ద । ప స స । స స రి । పా ప

అ హం కా ర మ నే గు ణ ము తీ సి

పా ప రి గా । రి పా । ద ని పా పా । పా ప

అ క్ష ం - త లు చే - - సి నా ను

ప రి గా గా । గ మ రి । గ రి గ । పా ప

తా - మ స మ నే గు ణ ము తీ సి

స రి గ రి స ని । పదనిదపమ । రిగమాపమగరి । పా ప ॥

త - ర - చి - చ - ము - రు - పో - - - - సి నాను ॥

॥ నిరాకార ॥

## పాట

పల్లవి :-

నిరాకార నిరంజనా । నీకు హారతీ
మా రామచంద్రులకు । మనసు హారతీ
నామనసు హారతీ ॥ నిరాకార ॥

చరణం :-

(1) పంచ భూతములను ఐదు
ప్రమిదల గాను చేసినాను
మించి పోయే గుణము తీసి
మంచి వత్తి వేసినాను
అహంకార మనే గుణము తీసి

అక్షంతలు చేసినాను
తామస మనే గుణము తీసి
తరచి చమురు పోసినాను ॥ నిరాకార ॥

(2) మాయ అనే తెరను తీసి
దక్షిణగా ఉంచినాను
దూషణ మనే గుణము తీసి
ధూపముగ వేసి నాను
కామ క్రోధములను తీసి
కైవత్తిగ వెలిగించినాను
ప్రేమయనే గుణము తీసి
నైవేద్యము చేసినాను ॥ నిరాకార ॥

# రాధామనోహర హారతి ఇదేరా

## శుద్ధసావేరి - ఆదితాళం

స ప పా ‌। , ప । పా । ప ప । ద ప మ ప । ద ప । దా । , ,

రా - దా - మ నో హ ర హా - - - ర తీ -

, రి సా , ద । దా స ద । పా । మా ప ద । పా , మ । ప మ రీ । సా ॥

ఇ దే - - రా - - - గై - - కో ర ధీ - - రా ॥

మ ప ద స । స ద సా । సా స స । సా స స

నా - రా - । య ణ దా । మో ద ర । కే శ వ

ద రి స స । స స స ద । రి స స ద దా । , , , ,

న ం దు ని । వ ర సు కు । మా - - - రా । - - -

ద స రీ । మ రీ స । ద స ద స రి స । దా , ,

న ను గా । వ వే ర । ఇ ది యే - - । రా - -

సా సా । స స ద ప । మ ప ద ప । ప మ రి స ॥

మ ం దా । రా ధా - ర । సు ం ద - । ర కా - ర

### పాట

రాధా మనోహర హారతీ
ఇదేరా గైకోర ధీరా ॥

(1) నారాయణ దామోదర కేశవ
నందుని వర సుకుమారా
నను గావవేర ఇదియేరా
మందార ధార సుందరాకార ॥ రాధామనోహర ॥

(2) శేషశైల ద్వారకవాసా
జన్మాంతర రవికుల భూషా
అహల్య శాప విమోచా
గోపాల బాల కృపజూడవేర ॥ రాధామనోహర ॥

(3) వైకుంఠవాసా వామనరూపా
వందన మిదె గైకోరా
నను గావవేర ఇదియేరా
కరిరాజు మిత్ర కౌసల్యతనయా ॥ రాధామనోహర ॥

## హారతి గొనుమా

### జంఝూటి - ఝంపెతాళం

పల్లవి :-

గా మ గ గ రి పా । స స పా ,

హా రా - - - తి గొ ను మా

ద ని పా రి స ని ద । ని పా , ,

క మ లా - - - ల యా - -

పా ద స స । రీ రి రీ

రా మా - క ర్పూ ర వూ

స రి గా మ । గా , , , ॥

జ య హా ర తీ - - - ॥

అనుపల్లవి :-

పా రి మా । మా మా మ

నా రీ - - నీ పా ద

గ మ పా ద ని ద మ । మ గ గా,

వా - - రీ జ ము లు

ప రి ప ప మ గ గ । , , స ప రి

కో - - రె ద ను - - మ ది -

ప రి గా మ । గా , , , ॥

జ య హా ర తీ - - - ॥

చరణం ;

గ మ ప మ గ మ రి । రి గ సా స సా

ప ల్ల వ పా - ణి పా - - యదీ

స రి గ మ గ రి స । స రీ , ,

బా - లి కా - - - మ ణీ - -

సా రి మా । మా మ మా

చా లా - న మ్మి తి

గ మ పా ద ని ద ప । మ గ గా ,

బా - లా - - - రొ యీా జా ల

స రి స ప మ గ గ । మ గ రీ స స రి

మే - - - ల ను - బ్రో - - వ గ -

స రి గా మ । గా , , , ॥

జ య హా ర తీ - - - ॥

## పాట

పల్లవి: -

హారతి గొనుమా కమలాలయా
రామా కర్పూరపు జయహారతీ ॥ హారతి ॥

అనుపల్లవి

నారీ నీ పాద వారీజములు
కోరెదను మది జయహారతీ ॥ హారతి ॥

**చరణం :**

(1) పల్లవపాణి పాయదీ బాలికామణి
చాలా నమ్మితి బాలరో యీజాల
మేలను బ్రోవగ జయహారతి ॥ హారతి ॥

(2) ఇందు వదనా సింధూర మందగమనా
మందార ముని బృందావన
కుందనం బొగడగ జయహారతీ ॥ హారతి ॥

# మంగళమని పాడరే రాజేంద్రునకు

**సారంగ - మిశ్రచాపు**

, , ప ప - రి స ప ప । ప పా - ప ప ని ద

మం గ - - ళ మ ని పా - డ -

పా , - , , ప ప । ద ని పా ని - ద ప పా

రే - - - రా - జే ం - - ద్రు న కూ

, , ప ద - పా ప మ । రి రీ - రీ రి గ

మం గ ళ - మ ని పా డ -

మా గ - రి రి రి స । సా , - , , , , ॥

రే - - - - - - - - - - - - - - ॥

, , స స - సా సా । స సా - సా సా

మం గ ళ మ ని మీ రూ

, , ద ని - స రి సా । స ని దా, - ని ద పా పా

అం గ - నా మ - ణు లె - - ల్ల

, , ద ద - ద ని స రి । గ రి సా స - ని ద ద ద

మం గా - యాం బ - - గ - న్న -

పా ని - దా ద ని పా । రి గ మ - మ రి రి స ॥

బం గా - - రు త ం - - ద్రి - కి -

# పాట

**పల్లవి :-**

మంగళమని పాడరే రాజేంద్రునకు
మంగళమని పాడరే ॥

**చరణం :-**

(1) మంగళమని మీరు
అంగనా మణులెల్ల
మంగయాంబ గన్న
బంగారు తండ్రికి ॥ మంగళమని పాడరే ॥

(2) తుంగా తురంగా
సారంగా ధీచరు రంగ
సంగీత సిరుల చె
లంగు కుమారునకు ॥ మంగళమని ॥

# చెలులారా హారతులూ చెలిమి నొసగరే

## శంకరాభరణ రాగస్వరాలు - త్రిశ్రగతి ఆదితాళం

ప़ ప़ స़ా స़ా । రి గ గ గ గా

చె లు లా రా హా - ర తు లూ

గ మ ప గ మ రి । గా , , , , ॥

చె లి మి నొ స గ రే - - -

ప ప ప పా మ । మ మ మ మా గ

చె ల గు శ్రీ - చి - న్న యాం బ

రీ రి గ మ గ । స़ స़ ని़ ధ़ ధ़ ప़ ॥

చి న్ని చి - న్ని సు తు న కూ - - ॥

పా ప పా ప । ప ప మ ని ద ద ప పా

సూర్య రా య నృ ప తి ర - చి - త

ప ప మ[2] ద ప ప మ మా । మా , , , ,

సు కృ త మూ - ర్తి కీ - - -

మా మ మా మ । గ మ ద ప ప మ మ గ గ

అ వ్య వ ర్ణ నీ - - - య - వి ల న

రి గ స రి గ ప మ మ గ । గా , , , , ॥

ద న మ కీ - - ర్తి - కీ - - - - ॥

# పాట

చెలులారా హారతులు
చెలిమి నొసగరే
చెలగు శ్రీ చిన్నమాంబ
చిన్ని చిన్ని సుతునకు ॥ చెలులారా ॥

(1) సూర్యరాయ నృపతి రచిత
సుకృత మూర్తికీ
అవ్య వర్ణనీయ విలస
దసమ కీర్తికీ ॥ చెలులారా ॥

(2) రుచిర రుచి మనోజ్ఞ
దివ్య రూప శాలికీ
ప్రచర తర సమస్త
సుగుణ రత్న పాళికీ ॥ చెలులారా ॥

(3) ప్రకట రావు వంశ జలధి
వారి జారికీ
అకలుషాంతరంగ
సుజన హర్ష కారికీ చెలులారా

## మంగళం భవతు తే

### సింధుభైరవి -

ప ప ప । పా , । ప ప ప । ద ప ద

మం గ ళం భ వ తు తే - -

మ <u>పా ద ప</u> । మ గ మ । <u>ప ద నీ</u> ద । పా ప

స దా - శ్రీ - - సూ ర్య రా య

స గ గ । గా మ । ప ద ప । మ గ రి

మం గ ళం భ వ తు స ర్వ

పా , । , , , । , , , । , , ,

దా - - - - - - - - - - ॥

### పాట

మంగళం భవతు తే
సదా శ్రీ సూర్యరాయ
మంగళం భవతు సర్వదా ॥

మంగళం భవతు తే
మంగయాంబికా ! రంగ
నాయకుల శరణు భక్తి సంతతాం ॥
పారంగా రంగ ॥

హార డిండీర
తారకాబ్జ కుంతలా
శారద నాక కీర్తి పాల
నారదాది కీర్తి శోభత

# సుందరి శుభ వదన

## పూరి కల్యాణి రాగం - రూపకతాళం

**పల్లవి :-**

పా , మ గా మ గా । రి రి సా , ,

సుం ద రి శు భ వ ద నా -

పా స రి స ద । ప రి గ మ రి గ ॥

వం ద న మి దె గొ ను త్రి పు - ర ॥

**చరణం :-**

ప ప ప పా ప । ప మ గ మ మ రి గా గ

అ భ య మి చ్చి బ్రో - - - చు - న ట్టి

, గ ని ద మ గ । మ గ రి రి సా

త్రి భు వ నే - శ్వ రీ - - -

, ప ప ద ప స స । స రి గ రి సా స ని ద ద

శు భ దా - యకి శం - క రీ - - -

ద రి స రి స ని ద ని పా । గమపదనిదపమ గమంగ ॥

కృ - ప - గొ - ను - కా మే - - శ్వ - - రి - - ॥

సుందరీ

## పాట

పల్లవి :

సుందరి శుభ వదనా

వందన మిదె గొను త్రిపుర ॥ సుందరి ॥

చరణం: అభయ మిచ్చి బ్రోచునట్టి
త్రి భువనేశ్వరి
శుభదాయకి శంకరి
కృప గొను కామేశ్వరి ॥ సుందరి ॥

(2) దిక్కునీవే నమ్మియుంటి
దీన బ్రోవవే
మక్కువతో నీ పదములు
మ్రొక్కెదనే మోహనాంగి ॥ సుందరి ॥

(3) నీదు మాయ తెలియ తరమే
ఓ దయానిధే అంబ
ఆదరించి మమ్ము బ్రోవు
చేకొను హారతి ॥ సుందరి ॥

# మాధవ గొనుమా మంగళహారతి

## జంగ్లా - ఆదితాళం

పల్లవి :-

; , స రీ మ మా ; ప దా పా

- మా ధ వా గొ ను మా

ప స ని స । ప ద మ ప । గా , మ । రి సా ,

మం గ ళ హా - ర తు లి - - చ్చె దా ॥ మాధవ ॥

చరణం :-

మ మ మ మ । ప ప ని ద । ద ని స స । సా సా ॥

ఉ ర ము న ను రి యు - మె ర యుచు నుం డ గ

ని ని ని సా స స ని । ని ని రి స । ని ద ని ప

గ రు డ కి న్నె ర లు గా - న ము సే - య గ

స గ రి గ । స రి ని స । ని ని రి స । ని దా ని పా

వ ర దు డ వ ని నె ర న - మ్మి తి -

ప స ని స । ప ద మ ప । గా , మ । రి సా,

స ర గు న మ ము ద య నే - లు ము ॥ మాధవ ॥

## పాట

పల్లవి :- మాధవ గొనుమా
మంగళ హారతు లిచ్చెద ॥ మాధవ ॥

చరణం:- ఉరమున సురియు
మెరయుచు నుండగ
గరుడ కిన్నరలు
గానము సేయగ
వరదుడ వని నెర
నమ్మితీ
సరగున మము దయ
నేలుము ॥ మాధవ ॥

(2) సృష్టి స్థితి లయముననే
కృష్ణుడ వై జన్మించితివి
దుష్టుల మద మణగించి
శిష్టుల పరిపాలించెడి ॥ మాధవ ॥

# పక పక నవ్వుచు పరుగిడ బోకుర

## యమునా కల్యాణి - ఆదితాళం

; గ గా గ రీ । రి గ రి ప । పా పా

ప క ప క న - - - వ్వు చు

; ధ సా రి గా । మా , ప గా గా

ప రు గి డ బో కు రా -

; గ గ । గా గా । గా , రి । గా దా

ప ణ తి య శో - దా -

; ప మ । గా మా । రీ రీ । రీ పా

భా - గ్య ఫ ల ం బా ॥

; స రి । గా గ రి । రి గ రి గ । రి స ప ద

బా - లా గో - పా - లా - మం గ ళ

ధ స ధ స । పా సా । రి గ రి గ । గా గా

హా - - - ర తు లి - - చ్చె ద ॥

చరణం :-

; రి గ । గా గ రి । గా ప ప । పా పా

లే - గ తో - క - ను ప ట్టి

; ప ద । దా దా । ద ప ప ద । ద ప పా

లే - మ జ డ - కు - చు - ట్టి

, , , , , । గా , రి । గ ద పా

ఊ - ర కె తో - - లు - ట

; ప ద - పా ప మ । గ మ గ రి । పా ప రి ॥

ఉ చి త ము - గా - - దు కృ ష్ణ - ॥

# పాట

అనుపల్లవి :- పక పక నవ్వుచు
పరుగిడ బోకురా
పణతి యశోదా
భాగ్య ఫలంబా !

పల్లవి :- బాల గోపాల మంగళ
హారతు లిచ్చెద ॥

చరణం:- లేగ తోకను బట్టి
లేమ జెడకు చుట్టి
ఉరికె తోలుట
ఉచితముగాదు కృష్ణ ॥ బాలగోపాల ॥

# రమా రమణ గొనుమా

## ఆనంద భైరవి - ఆదితాళం

పల్లవి :-

స ని స గ రీ రి గ మా ప ద పా , ,

ర మా - - ర మ ణా గొ ను మా -

మ గ మా ప మ గ రి సా రీ

జ య హా - - ర - తి దే

స రి ప మ గ రి గ రి సా

గొ - ను - మా - శ్రీ - -

అనుపల్లవి :-

ప ని పా ; మా ప ని సా ; సా

కౌ - స - ల్య సు కు మా - ర

ని స రీ ; గ రి స ని సా ; సా

క మ లా మ - నో - హ ర

ప ప రీ స స సా ని ద పా పా పా

ద శ ర - - థ వ ర పు - త్ర

గ మ పా ద ప మా , గ రి గ మా మా , , ॥

శ శి శే - - - - ఖ రా - - మి త్ర ॥

చరణం :-

; పా పా , , । ; ద ప మ గ మా

ఈ శా - - - ప ర మే - శా

- - జ గ దీ - శా - - - -

గ మ <u>పా ద ప</u> మా ప మ గ రి సా సా , ,

దా న జ - - న - - హృ - ద య

ప పా ప ప సా ప

వా సా చి ద్వి లా స

ప రి$^{2}$ ప ప ని ద పా । <u>ప ని పా</u> ; <u>మ గ$^{2}$ రి గ$^{2}$</u> మ మ

స - ర్వ - లో - క వా - సా శ్రీ - ని - వా స

## పాట

పల్లవి :- రమా రమణ గొనుమా
జయ హారతిదె గొనుమా

అనుపల్లవి:- కౌశల్య సుకుమార
కమలా మనోహర
దశరథ వరపుత్ర
శశి శేఖరా మిత్ర రమా ॥

చరణం (1) ఈశా పరమేశా జగదీశా
దాన జన హృదయ
వాసా చిద్విలాస
సర్వలోక వాసా శ్రీనివాస

(2) రామా రఘు రామా రణభీమా
రామా రఘు వంశాంబుధి సోమా
నీల మేఘశ్యామ నిగమాంత గుణధామ
తారకనామ స్కందపురి రామా

# మంగళ గౌరికి మంగళ మివ్వరే

## మోహన - మిశ్రచాపు

గ పా దా పా । గ రి గ రీ ప సా పా

మ ం గ ళ గౌ - - - - - రి కి

ప రీ గ ప ప ద ద ప ద దా పా

మ ం గ ళ మి వ్వ - రే -

గ పా పా పా । ప ద స ద ప పా

గ ం గా - ధ రు ని రా - ణి

గ పా ద స స ద । స సా సా ॥

గౌ - రి - పా - ర్వ తి కి -

ద రీ సా స రి । ద పా ద ప పా

శృం గా ర వ తు లె - ల్ల

గ ప ద రీ స ద ప ప ప ద పా గ రి సా ॥

చే - - రి హా - ర తు లి వ్వ రే - - ॥

### పాట

(1) మంగళ గౌరికి
మంగళ మివ్వరే ॥
గంగాధరుని రాణి
గౌరి పార్వతికి ॥ మంగళ ॥

(2) అష్ట హస్తములతో
అవతరించి నట్టి
దుష్ట సంహారిణికి
తుహిన గిరిజ కిపుడు ॥మంగళ॥

# మంగళ మనరే మీ రంగనా మణులార

## కాంభోజిరాగం - త్రిశ్రగతి ఆది

ప ద పా పా పా సా సా

మ ం గ ళ మ న రే

సా న రి గా రి న సా సా

మీ రం గ నా మ ణు లా రా

ప ప రీ సా సా రి న పీ దా

పొం గు చు దా - - సు ల

ప ద ప మా గ ప ద పా సా ॥

బ్రో - చి - న స్వా - మి కి ॥

### పాట

ఘంగళ మనరే
మీ రంగనా మణులార
పొంగుచు దాసుల
బ్రోచిన స్వామికి ॥ మంగళ మనరే ॥

దశరధ పుత్రునకు
దశముఖ శత్రునకు
శశిభ స్తుతునకు
విశద చారిత్రునకు ॥ మంగళ మనరే ॥

పుండరీ కాక్షునకు
కుండలి శయనునకు

చండ విక్రమునకు
ఆంజనేయ సఖునకు ॥ మంగళ మనరే ॥

ఘన నిభ తేజునకు
మునిజన పూజ్యునకు
అమర నుత సేవ్యునకు
జానకీ నాథునకు ॥ మంగళ మనరే ॥

మదన సుందరునకు
సదమర గాత్రునకు
సదయ సద్భక్తునకు
ఉదయ గిరి నిలయునకు ॥ మంగళ మనరే

# మంగళ హారతిదే ఓ అనసూయాదేవి

## హరికాంభోజ స్వరాలు - త్రిశ్రగతి ఆది

ప రి గ । మ గ రి । ప రి స । పా ,

మం గ ళ హా - ర తి దే - ఓ

ప ద ని । ద ద ప । మా గ । రి గ స ॥

అ న సూ - యా - దే వి నీ - కు ॥

ప రి గ । మ గ రి । స రి స । పా ,

మం గ ళ హా - ర తి దే - ఓ

ప ద ని । ద ప ప । మ మ గ । రి గ స ॥

అ - త్రి మ హా - ము ని - భా - ర్య

స ధ̣ ధ̣ । పా రి । గా గ । గా రి

చి - న్న నా టి నుం డి నీ వు

రి గ మా మ గ । రి స స రి । గ గ గ

ప తి భ క్తి - తో - - టి మె ల గి

గ మ ప । ప పా । పా ద । ప ని ద

నా - ర ద మ హా - ము ని కి

ప ద ప । మ మ మ । గ రి గ రి గ । మా ,

రా - ళ్ల పె ప గ ఱు చే - - షి గి -

## పాట

మంగళ హారతిదే ఓ
అనసూయాదేవి నీకు
మంగళ హారతిదే ఓ
అత్రి మహాముని భార్య ॥ మంగళ హారతిదే ॥

చరణం :- 1. చిన్న నాటి నుండి నీవు
పతి భక్తి తోటి మెలగి
నారద మహామునికి
రాళ్లు సెనగలు చేస్తివి ॥ మంగళ హారతిదే ॥

2. లక్ష్మి సరస్వతి పార్వతి
దేవులు గూడి మిమ్ము
భంగము చేయుటకు
పతులను వేడిరి మంగళ హారతిదే ॥

3. ముగ్గురు మూర్తులు
ఏక కాలము నందు
అతిథులై వచ్చిరట
అత్రి మహాముని కడకు మంగళ హారతిదే

4. అన్నంబు కూరలు
అతివ వడ్డించంగ
వంటి వస్త్రము తోటి
వద్దుపో పొమ్మనిరి ॥ మంగళ హారతిదే ॥

5. పతివ్రతవు నీవు కనుక
పతి నామ స్మరణ చేసి
కమండల ఉదకమ్ము
గ్రక్కున చల్లితివి ॥ మంగళ హారతిదే ॥

6. ముగ్గురు మూర్తులు
బాలురై ఏడ్వంగ
ఉగ్గు పాలు పోసి నీవు
ఉయ్యాల లూపితివి ॥ మంగళ హారతిదే ॥

7. లక్ష్మి, సరస్వతి, మరి
పార్వతీదేవి గూడి
పరుగున వచ్చిరట
అత్రిముని ఆశ్రమునకు మంగళ హారతిదే

8. పతి బిక్షం పెట్టమని
పాదములపై బడగ
ఉయ్యాలలో బాలులను
ఒడిలోను ఉంచితివి ॥ మంగళ హారతిదే ॥

9. తల్లీ మీకు మేము
వరము లిస్తా మంటే
త్రిమూర్తులు నీ కడుపున
పుట్టుటే కోరితివి ॥ మంగళ హారతిదే ॥

వరుసతో వారింట
దత్తాత్రేయులై జన్మించి
సంతోష సాగరమున
నోలలాడించితిరి ॥ మంగళ హారతిదే

# మణి మాణిక్యాంబ నీకు మహిత మంగళం

## పీలు రాగ స్వరాలు, త్రిశ్రం

ప స గ$^{1}$ । రి గ$^{1}$ రి । పా స । రీ స

మ ణి మా - ణి - క్యాంబ నీ కు

ని ని స । ధా ని । సా , । , , , ॥

మ హి త మం గ ళం - - -

రి మ మ । మా మ । మా మ । మ ప మ

దే - వి నీ దు । పా ద ము ల కు

గా$^{2}$ స । రీ మ । గా , । , , , ॥

ది వ్య మం గ ళం - - - ॥

## పాట

(1) మణి మాణిక్యాంబ నీకు
మహిత మంగళం
దేవి నీదు పాదములకు
దివ్య మంగళం ॥ మణి మాణిక్యాంబ ॥

(2) దేవి నీకు సరిసమాను
లెవరు లేరుగా
దేవరాజ మునులు పొగడ
దివ్య మంగళం ॥ మణి మాణిక్యాంబ ॥

# మంగళ హారతిదేరా

## జంగ్లా రాగం - ఆదితాళం

మ రీ , మ మ । ప మ ప సా ని దా

మ ం - గ ళ హా - రా - తి దే

పా , , । , , ద ప । మ ప ప మ । గ రి సా ॥

రా - మా - రా - సు ం ద - రా ॥

; పా । ద పా , । సా ర్రీ । స ర్రి గ్గా

రా - ధా ర మ ణా - -

; రి గ రి స సా । ని సా ని । దా పా

ర - - మ్య గు ణా - - కా రా

; రి రీ మ మా । ప మ ప సా ని దా

ర - క్షించు స మ యా - మి దే

పా , , । , , ద ప । మ ప ప మ । గ రి సా ॥

రా రా - జే ం ద్ర - వి ను తా ॥

### పాట

మంగళ హారతిదేరా
మారా సుందరా॥

(1) రాధారమణా
రమ్య గుణాకార
రక్షించు సమయ మిదేరా
రాజేంద్ర వినుత ॥ మంగళ ॥

(2) వేణు నాదా ప్రియ
వేగమె కాపాడరా
వేడితిరా నిన్ను
వే వేగమె రారా ॥ మంగళ ॥

(3) గోకుల మందున
గోపాలులతో గూడి
గోవర్ధనము ఎత్తిన
గోపాలా రారా ॥ మంగళ ॥

(4) పదునాల్గు భువనములు
బొజ్జ నిల్పిన తండ్రి
పాప విదుష్టులను చంపిన
పన్నగ శయనా ॥ మంగళ ॥

(5) వైకుంఠ మందునా
వటపత్ర శాయివై
వామ భాగము నందు
లక్ష్మితో గూడి ॥ మంగళ ॥

# రామా రాఘువ జయ మంగళం

## శహాన - త్రిశ్రం

సా రి గ రీ । రి రి రి । రి రి రీ రీ । రీ ,

రా మా - రా ఘ వ జ య మం గ ళ ం

రి ని నీ దా । పా ప । ప ప పా ద ప। మ గ మా రీ

సీ - తా - రా మ జ య మం గ ళం - - -

ప ప పా మా । ద ద దా , । ప స నీ ద । పా ,

ద శ ర థ । త న యా - మ ం గ - ళ ం

రి గ మ ప ద ప । మ గ మా రి రి । రి మ గా రి సా , ॥

రా - జీ - వ - లో - చ - న - మ ం గ - ళ ం ॥

ప పా । ద ప మ । ద ద ని । సా స

కౌ - శ - ల్య వ ర కు మా ర

ని ద ని । స రి గా రి । మ మ గ రి సా । స సా

ఘ న త చే - సి న భా - - ను వం శ

దా రి । సా , । ద స నీ ద । పా ,

పా ల కా - । నీ - - - కు

రి గ మ ప ద ప । మ గ మ । రి మ గ రి సా । సా , ॥

వ - జ్రా ల - హా ర తు । ల - వి - - గో - ॥

# పాట

రామా రాఘవ జయ మంగళం
సీతా రామ జయ మంగళం
దశరథ తనయా జయ మంగళం
రాజీవ లోచన జయ మంగళం

(1) కౌసల్య వర కుమార
ఘనత చేసిన భాను వంశ
పాలకా నీకు
వజ్రాల హారతు లివిగో ॥ రామ ॥

(2) ముని వెంట తాను వెడలి
తాటకిని మద మణచిన
యజ్ఞమును గాచిన స్వామి నీకు
ముత్యాల హారతు లివిగో ॥ రామ ॥

(3) శృంగారముగ సీతకు
మంగళ సూత్రము కట్టిన
రంగుగ రామా నీకు
మంగళ హారతు లివిగో ॥ రామ ॥

(4) ముత్యాల తలంబ్రాలు
ముదముతో సీతకు బోసిన
సత్య స్వరూపులకు
చంద్రాల హారతి ఇదిగో ॥ రామ ॥

(5) నాలుగోనాడు నాగపల్లి కిపుడు
బలి గావించిన స్వామీ మీకు
పచ్చల హారతు లివిగో ॥ రామ ॥

(6) మెచ్చి సీత నప్పగించి
సంతోషించిన
స్వామీ నీకు
నీలాల హారతు లివిగో ॥ రామ ॥

(7) జనకుని కూతురిని
జానకిని పెండ్లాడిన
వీర రామచంద్ర నీకు
వజ్రాల హారతు లివిగో ॥ రామ ॥

# సీతాసమేతాయ

## అఠాణా రాగం - ఝంపెతాళం

, ప మ రి రీ మ । పా ని ని ప మ ప

సీ తా - - స । మే తా - - య

, ప ప రి సా । సా ప ని దా ,

శ్రి త మ నో ల్లా సా - -

, ప న సా న రిం । న ని పా ప ప ప

వీ - తి వా క్యా - - య అ తి

ప ప ప ద ద ని ప । పా , , , ॥

ని - ర్మ - లా - । యా - - ॥ సీతాసమేత ॥

, ని ప గం మం । రి ప పా ప

రా తి నా - । తి గ జే సి

రిం పా , రిం । స స ప ని ద ద

ర క్షిం చు । జ గ ము - ల ను

పా ద ని ద । ద ని పా ప

దా త వై - । బ్రో - - చు

, రిం రిం రిం రిం మం । ప రీ ప పా ,

ద శ ర థ సు । తా - - యా

ప ప ప ని ద ద । ద ని పా ప ప ప

జ య మం - - గ ళ ం - ని - త్య

, రి ప రి మ ప । ద ని పా , ॥

శు భ మ ం గ ళ ం - - ॥ సీతా సమేత ॥

## పాట

సీతా సమేతాయ శ్రిత మనోల్లాస
నీతి వాక్యాయ అతి నిర్మలాయా ॥
రాతి నాతిగ జేసి రక్షించు జగములను
దాతవై బ్రోచు దశరధ సుతాయ

జయ మంగళం నిత్య శుభ మంగళం ॥

మౌనితో చనుదెంచి దుష్ట రక్షణము చేసి
శివుని విల్విరచి సీతను వరించి
అయోధ్యపురికి భువి నెన్నదగు
జనుదెంచి కౌసల్య గారాల పట్టి కిపుడు ॥

జయ మంగళం నిత్య శుభ మంగళం ॥

రామచంద్రున కపుడు రాజ్యాభిషేకంబు
చేయ వలెనని రాజు చెప్పగాను
తామనంబున కైక తన వరమ్ము లిమ్మనగ
భూమిపై వ్రాలిన పుణ్యదాసుడు ॥

జయ మంగళం నిత్య శుభ మంగళం ॥

# మంగళ హారతిదిగో మందరోద్ధారకరా

## బేహాగ్ - త్రిశ్రగతి ఆది

స స స । గా గ । ప ని ద । సా ,

మంగ ళ హా ర తి ది - గో

ని ని స ని ద పా । ప ద నీ ద । పా మ ప గా ॥

మ ం ద రో - - ద్ధా - ర క - - రా

, గ మ । పా , । పా ప । ప ప ద

ప చ్చ లా ప ళ్లె ర ము లో

స ని రీ స స ని । ని ద ప ద పా । గ ప మ । గ రి గా ॥

పం చ దీ - ప హా - - ర తి ది గొ రా - మా ॥

ని స ని । ద ప ద । ని స సా । సా స

నీ - ల మే - ఘ శ్యా మా నీ కు

ప ని స । గ రి మ । గ రి స । స సా

నీ - రా జ న మి ది గొ రా మా

ని ని స । రి స రి । ని ద । ప మ ప

క ల క ల ల గు నీ దు మోము నన్

మ ప ద । ని ద పా ప । ప ప ద ప మా । గ రి మ గా , ॥

క ళ లూ - - రె ను - రా - రా - మా - ॥

## పాట

మంగళ హార తిదిగో
మందరోద్ధారకరా ॥

పచ్చల పళ్లెరములో
పంచ దీప హారతిదిగో

నీలమేఘశ్యామా నీకు
నీరాజన మిదిగొ రామా ॥

కల కల లగు నీదు మోమునన్
కళ లూరెనురా రామా ॥

# హారతు లివ్వరె నారీమణులార

## భైరవి రాగం - మిశ్రచాపు తాళం

పల్లవి :-

, పా గ గ రి గ మా । పా , ద ని పా

హా ర - - తు లి వ్వ - రే

, పా స ని ద ప । మ ద ప మ గ రి గ స

నా రీ - - మ ణు - లా - ర -

, రి మ ప ని ద ప । మ ప మ । గ రి గ స

వా - రి - జా - క్షు లు - మా - -

రి గ మ రి గ సా । రీ గ మా , , ॥

త - - ల్లి - అం డా ళ్ల కూ - - ॥

చరణం :-

; ప నీ , ద । పా , ద ప మా మా

ప చ్చ లు ప్తొ పి - - న

, పా ద ని ప రి గా , రి । పా ప ప ప పా

బం గా - - - రు ప - ళ్లములో

, దా రి ప పా । పా ని దా పా

ము చ్చ - ట లా - డీ రా

; ప ప ని ప ప । ప మ ద పా మ గ రి గ పా ॥

మ త్స్య - క ) తు - - లా - - రా ॥

# పాట

పల్లవి : హారతు లివ్వరె నారీమణులారా
వారి జాక్షులు మా తల్లి అండాళ్లుకు ॥

చరణం: (1) పచ్చలు స్థాపిన బంగారు పళ్లెములో
ముచ్చటల దీర మత్స్య కంఠులార ॥హారతులు॥

(2) తల్లి తాయారుకు శ్రీదేవి భూదేవి
ఎల్ల కొర్కె లిచ్చు కర్పూ రాండాళ్లు ॥హారతులు॥

(3) తల్లి చంద్రమతి ద్రౌపది మానవతి
సకల కొర్కె లిచ్చి తల్లి యాండాళ్లుకు ॥హారతులు॥

(4) కోరిన వారికి కొంగు బంగారమై
సమస్త కొర్కె లిచ్చు తల్లి యాండాళ్లుకు ॥హారతులు॥

# ఘుల్లు ఘుల్లున పాద గజ్జలందెలు మ్రోయ

## సురట రాగం - మిశ్రచాపు తాళం

ప పా - పా పా - ప ద ప - మ గ మా

ఘు - ల్లూ ఘు ల్లు న - పా - ద

ప పా - పా పా - ప ద ప - మ గ మా

గ - జ్జె లం దె లు - - మ్రో - య

1 1<br>
ప పా - పా పా - ప ప ని - ని మ మా

క ల హం స న డ - క - ల

2 2 2<br>
ప పా - నీ నీ - స నీ - సా , ,

క లి కి ఎ క్క డి కే - -

· · ·<br>
స సా - నీ సా - రి రీ - రీ గ రి

జ డ లో ను గ ం గ ను -

స స ని - సా రి స నీ ద పా పా

ధ రి - - యించు - కొ - న్న ట్టి

·<br>
ప సా - సా <u>సా రి స</u> - నీ ద - పా పా

జ గ ము లే - - లే - జ గ

మ మ గ - రీ రీ - రి మా - <u>ప ద ని ప ప ని ద మ</u>

ధీ - - శు స న్ని ధి కే - - - - - -

, పా మ గ రీ - , రి మ గ రి గ స ॥

- మంగ - ళం మ ం గ - ళ ం ॥

# పాట

(1) ఘల్లు ఘల్లున పాద
గజ్జ లందెలు మ్రోయ
కలహంస నడకల
కలికి ఎక్కడికే

జడ లోను గంగను
ధరియించు కొన్నట్టి
జగము లేలే జగ
దీశు సన్నిధికే

॥ మంగళం మంగళం ॥

(2) బొడ్డు మల్లెలు జాజి
దండలు మెడ నిండ
అంద మెరిగిన జగ
దంబా ఎక్కడకే

అందము విభూతి
అలరు శ్రీ గంధము
నలదిన నీల
కంఠేశు సన్నిధికే

॥ మంగళం మంగళం ॥

(3) తళ తళ మను రత్న
తాటంకములు మెరయ
పసిడి మండలముల
పణతి ఎక్కడికే

కలియుగ జన్మము
గల శివుడై నట్టి
గురువైన శంభు
శంకరుని సన్నిధికే

॥ మంగళం మంగళం ॥

(4) హెచ్చు పాపట బొట్టు
రత్న కిరీటమ్ము
ఏమమ్మ కరుణ
కటాక్షి ఎక్క డికే

కడుపెద్ద రుద్రాక్ష
మెడలో హారము దాల్చి
నంది నెక్కెడు జగ
దీశు సన్నిధికే

మంగళం మంగళం ॥

(5) చెంగావి చీరలు
కొంగులు చెంగున జారంగ
రంగైన నవమోహ
నాంగీ ఎక్కడికే ?

చంద్రుని శిరసున
ధరియించు కొన్నట్టి
మండల మేలే
నందీశు సన్నిధికే

॥ 1మంగళం మంగళం ॥

(6) సన్నంపు నడుముపై
బిళ్లల ఒడ్డాణము
మెరిసేటి బంగారు
బొమ్మా ఎక్కడికే ?

కన్నులు మూడు
భుజంబు లారు
గల అర్ధనారీశు
శివుని సన్నిధికే

మంగళం మంగళం ॥

## రామ రామ యని రమణులు స్మరియించి

### సురట - మిశ్రాచాపు
### ఘుల్లు ఘుల్లు మని - వలె

(1) రామ రామ యని
రమణులు స్మరియించి
రంగైన రాఘవునకు
శృంగార గాత్రునకు

హరివిల్లు విరచియు
అతివను పెండ్లాడి
అతిఘోర వనములో
మసలిన రామా

॥ మంగళం మంగళం ॥

(2) రాతి నాతిగ జేసి
రాక్షసుల వధియించి
ఆది విష్ణుడవని
అవతరించిన స్వామి

ఆ పాపఖర్మునిచే
అతివను గోల్పోయి
అక్కట ! వనములో
వెతలు చెందిన స్వామి

॥ మంగళం మంగళం ॥

(3) గురువు ఆజ్ఞకు నాడు
అతి బద్ధుడై యుండి
రంగైన తాటకిని
సంహరించి, మౌని

జన్మము గాసి
సౌమిత్రి జాడగాంచి
సకల సంతోషముతో
నీరజ నేత్రా

॥ మంగళం మంగళం ॥

(4) నారదులు తుంబురులు
నృత్యగానము చేయ
బ్రహ్మ రుద్రాదులు
పలు విధముల పాడ

దశరధ మహారాజు
నిండా దీవెనలిచ్చి
సకల సంభ్రమముతో
శోభిల్లు రామా

॥ మంగళం మంగళం ॥

(5) రామ రామ యని
రమణులు స్మరియించి
రంగైన రాఘవునకు
శృంగార గాత్రునకు

నిగమ గోచర రామ
నిత్య పరంధామ
నీకు తర్పణము గాను
నీరాజనమ్ము

॥ మంగళం మంగళం ॥

# దేదీప్యమాన విగ్రహా గొను దీపహారతి

## మోహన - త్రిశ్రం

పా , । గా ద । పా గ । రి రి స ।

దే   దీ ప్య   మా న   వి గ్ర హ

స రి స । ధా స । పా స । పా , ॥

గొ ను - దీ ప హా ర తీ ॥

గ ప ప । ప ప ప । ప ద స । ద పా

దీ - వె న ల నొ స ం గు । మి దే

ప ద ప । గ రి స । స స రి । రి గ ప ॥

ది - వ్య హా - ర తీ - - - - - ॥

## పాట

(1) దేదీప్య మాన విగ్రహ
గొను దీప హారతి ॥
దీవెనల నొసంగు మిదే
దివ్య హారతి ॥

(2) జ్యోతిర్మ యాత్మ గొనుము
మహాత్మ దీప హారతి
హారతి పాతక సంహారణ
మిదె దీప హారతి ॥

(3) గంభీర గుణ గొనుము
మహాత్మ నక్షత్ర హారతి
పాతక సంహారణ మిదె
పంచ హారతి ॥

T.T.D.Religious Publications Series No.: 796
Price : Rs.



**డా॥ అవసరాల (వింజమూరి) అనసూయాదేవి**

పురాతనమైన సంప్రదాయబద్ధమైన తెలుగువారి దైనందిన జీవితంలో తటస్థపడే అనేక సంఘటనలతో సన్నివేశాలతో ముడివడినట్టి అపురూపమైన గీతాల సుమహారం 'మంగళ హారతులు'. మారుమూల పల్లెలలో కనుమరుగవుతున్న మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పాటలను ఎంతో శ్రమకోర్చి సేకరించి వాటిని శాస్త్రీయ రాగతాళాలతో స్వరపరచిన శ్రీమతి అవసరాల (వింజమూరి) అనసూయాదేవి గారి కృషి అనన్య సామాన్యమూ, అభినందనీయం.

ఈ విదుషీమణి కళాప్రపూర్ణ, జానపద సంగీత సమ్రాజ్ఞి కళాసరస్వతి, జానపద పితామహి, కళాతపస్వినివంటి అనేక బిరుద భూషితురాలు. జాతీయ అంతర్జాతీయ విశిష్ట పురస్కారాలు అందుకొన్న మహిళామణి ఈమె. వెనుకటి తరాలవారి జీవితాలకు దర్పణంపట్టే సరసోక్తులనూ ఛలోక్తులనూ చరిత్రపుటలలో బంధించి రాబోవు తరాలవారికి భద్రంగా అందించే అపురూపమైన అమూల్యమైన పుస్తక మిది.

*Printed and Published by Sri K.V.Ramanachary, I.A.S., Executive Officer, T.T.Devasthanams, Tirupati and printed at TTD Press,Tirupati.*